శ్రీః.

శృంగార సావిత్రి

తంజావూరి

రఘునాథరాయలు

ప్రణీతము

ప్రకాశకులు:

జి. ఎస్. శాస్త్రి అండు కో.,

మద్రాసు.

సావిత్రి సత్యా[illegible]

సర్వస్వామ్యములు

శ్రీకాకుళవి

[illegible]

లండన్ రాయల్ యెడిషన్

1928

చెన్నపురి:

ఇండియా ముద్రణాలయమున

ముద్రితము.

సావిత్రీ-సత్యవంతులు

పీఠిక

ఉ॥ తారసపుష్టిమైఁ బ్రతిపదంబున జాతియు వార్తయుం జమ
త్కారము నర్థగౌరవముఁ గల్గ ననేకకృతుల్ ప్రసన్నగం
భీరగతిన్ రచించి మహి మించినవా రిఁక నన్యు లెవ్వర
య్యా! రఘునాథభూపరసికాగ్రణికిం జెవిసోఁకఁ జెప్పఁగన్.

విజయవిలాసము.

తంజాపూరి రఘునాథరాయలు.

క్రీ. 1650 సం॥ ప్రాంతముల దక్షిణభాగదేశమునకుఁ గల్గిన సౌభాగ్యమంతయుఁ బూర్వమెన్నఁడుగాని, తర్వాత నేఁటి దాఁకఁ గాని కలుగలేదు. ఇఁక ముందుగూడఁ గలుగఁబోదేమో! మహాకవి, మహాగాయకుఁడు, మహావిద్వాంసుఁడు, మహాదాత, మహాశూరుడు, మహాభక్తుఁడు, మహానుభావుఁడు, మహామహుఁడు రఘునాథరాయఁడను నాంధ్రనాయకరాజుకాలమున దేశమెల్ల నిత్యకల్యాణము, పచ్చఁదోరణమునై చెలువొందఁ దంజాపూరు రాజధానిగాఁ జోళరాజ్యమును బరి

పాలించెను. ఆ కాలమున పందలకొలందిగా నిత్యాన్నదాన సత్త్రములు వెలసెను. పందలకొలందిగా నసాధారణ శిల్పసౌందర్యముగల దేవాలయమంటపగోపుర ప్రాకారాదులు వెలసెను. ప్రతిగ్రామమునకును గావేటికాల్వలు పాటింపఁబడెను. ఈతిబాధలకు, క్షామమునకు, ప్రజాక్షోభమునకు నాదేశమున నిలువ నీడలేకుండఁ జేయఁబడెను. సరససంగీత చాతుర్యములు, నవరసాభినయనైపుణ్యములు, ప్రశస్తశిల్ప చిత్రవాస్తువస్తు నిర్మాణములు, మధురతర సంస్కృతాంధ్ర కవితాకల్పనములు, విద్వద్గోష్ఠులు, సకలశాస్త్రచర్చలు, కనకాభిషేకములు, గ్రామగజాందోళికాచ్ఛత్ర చామరాది బహుమానములు, నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, ఋతూత్సవాయనోత్సవ వత్సరోత్సవాది దేవోత్సవములు, వివిధయజ్ఞ విప్రోత్తమ విహారములు, షోడశ మహాదానములు, శరణాగత రాజరక్షణములు నాఁటి ముచ్చటలు. మెఱపుఁదీగలఁ బోలు మెలుఁతలు, సంస్కృతాంధ్ర భాషలందు సరసకవితలు నేర్చినవారు, సంగీతమందు బిరుదందెలందినవారు నాఁడు వేలకొలఁదిగానుండిరి. సర్వక్రతువులు సల్పిన శ్రోత్రియులు వేలకొలఁదిగానుండిరి. సత్కావ్యకర్తలు, శాస్త్రకర్తలు, వేలకొలఁదిగానుండిరి. వీరెవ్వరును రఘునాథరాజును రాజమాత్రునిఁగాఁ దలఁపరయిరి. తండ్రిని గాను గురునిఁగాను వేల్పునుగాను ప్రాణము ప్రాణమునుగాను

భావించిరి. ఆయన చరిత్రమునుఁ గొందఱుకవులు సంస్కృత కావ్యములుగా, నాంధ్రప్రబంధములుగా, నాటకముగా, యక్ష గానములుగా, ద్విపదలుగా, పాటలుగా, నింకనెన్నొ తీరు లుగా వర్ణించియు, వర్ణింపఁ జాలమైతిమని వగచిరి. ఒక మహావిద్వాంసుఁడు తానాయనశిష్యుఁడనని చెప్పుకొనియెను. ఒకమహావిద్వాంసుఁ డాయనపేర నాలుప్రబంధములు రచి యించెను. ఇతరు లాయన పేరనిట్లెన్నొ కృతుల రచించుట కాదు. ఆయనయు ననేకకృతుల రచియించెను. రామాయణము, వాల్మీకిచరిత్రము, పారిజాతాపహరణము మొదలైనవి తెల్గు నను, రామాయణసంగ్రహము, సంగీతసుధ మొదలయినవి సంస్కృతమునను నామహాకవి రచించిన కృతులు. ఆయన రచించిన రామాయణమును మధురవాణియను వేశ్య సంస్కృత మునఁ బరివర్తించెను. రెండుజాములలో పారిజాతాపహరణ ప్రబంధము నామహాకవి రచించెనఁట.

సావిత్రీ చరిత్ర

రసవంతమగు నీ ప్రబంధమునుఁ గూడ నామహారాజ కవియే రచించియుండు నని మే మనుకొనుచున్నాము. దీని మూలము తంజావూరి సరస్వతీ పుస్తకశాలలో నున్నది. అది ప్రాఁతపుస్తకము. గ్రంథారంభ మొక యాశ్వాసము లేనట్లు న్నది. ఆశ్వాసాద్య పద్యములు, ఆశ్వాసాంత్య పద్యములు

లేవు. నడుమఁగూడ నొకచోఁ గొంత గ్రంథపాతమున్నది. ఈ గ్రంథమును ముగియరచింపక పూర్వమే గ్రంథకర్త స్వర్గస్థుఁడై యుండునని యూహాము. ఆప్రతినిబట్టి తత్కర్తను గుర్తింపఁగుదురదయ్యెను. కాని శ్రీ రఘునాథరాయ మహాకవి రచియించిన రామాయణమందలి పద్యములు (ఋష్యశృంగ తపోభంగము పట్టునవున్నవి.) ఈగ్రంథమునందును నుండుటచే తత్కర్తయే యేతత్కర్తయగునని మే మూహించితిమి.

రామాయణము, వాల్మీకిచరిత్రము, మొదలగు రఘునాథరాయల కృతుల రచనములకును, ఏతత్కృతి రచనములకును చాల పోలికగలదు. మహాభారతారణ్య పర్వమున మార్కండేయముని ధర్మరాజునకుఁ జెప్పినట్టుగా ఈ సావిత్రీచరిత్ర కథయున్నది. ఈ ప్రబంధమునకుఁగూడ నట్లేగలదు. రఘునాథరాయఁడు రామాయణమును రచియించినట్లే భాగతమును గూడఁ దెలుఁగున వేఱొక పద్యకావ్యముగ రచింపఁబూనెనేమో? ఇది దానిలోని యొక కథపట్టు అగునేమో?

కవితా విశేషము.

ఇందు సందర్భితములయిన రాజాస్థానమర్యాదలు, హాస్యప్రసంగములు, వేశ్యావినోదములు, సంభోగ శృంగారములు రఘునాథరాయలనాఁటి తంజావూరి సౌభాగ్యములను, కవితా

సౌకుమార్యములను, ఆస్థానసంప్రదాయములను, వెల్లడించుచున్నవి.

తేటతేట కూర్పులు, భావవైశద్యములు, సరసపద సంధానములు ఈగ్రంథమునకుఁ బ్రశస్తిని గూర్చుచున్నవి. దూరాన్వయముగాని, క్లిష్టపద రచనగాని యిందుఁ గానరాదు. నాఁటి యభిరుచుల కనుగుణముగాఁ గాఁబోలును శాంతరసమున కెక్కువగా సంభావనము కల్గవలసిన యేతత్కథాప్రబంధమునఁగూడ, శృంగారరసమునకే సంభావన చాలగా దొరకెను. హాస్య రచన యిందు మిక్కిలి యానందింపఁ దగినంతవింతగా నంతరింపఁబడినది. రాధా మాధవమునవలె నీకృతియు రసికరంజకమై వెలయఁ గలదని నమ్ముచున్నాము. ఇందు లోపించిన యాశ్వాసాద్యాంత్యపద్యములు కథాభాగములు ఇంక నెక్కడనేని దొరకఁ గల్గుననునాశ మాకులేదు. తంజాపూరిలోనే లేకపోఁగా నింక నెక్కడ దొరకును? అట్లు దొరకుభాగ్యమే కల్గునేని పునర్ముద్రణమున పూరించి సరిపఱుతుము.

దీని మూలప్రతిని తంజాపూరి పుస్తకశాలనుండి బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు స్వహస్తముతో వ్రాసి తెచ్చుకొని యుండిరి. మాప్రార్థనలమీఁద వారు దానిని, ప్రకటించుటకు దయచేసిరి. వారి తోడ్పాటుచేతనే యనాయాసముగ దీనిని మే మిపుడు ముద్రింపఁగల్గితిమి. ఇట్టి యుత్కృష్ట

గ్రంథమునుఁ బ్రకటింపనొసఁగి మాకుపకృతి సల్పిన శ్రీరామ కృష్ణకవిగారికి వందనసహస్రము లర్పించుచున్నాము.

మా శృంగార గ్రంథమాలలో నీ సావిత్రీచరిత్ర సంచమ కుసుమమై విరాజిల్లు చున్నది. ఇంతవఱకు ఆంధ్రభాషాయో షకు ప్రాచీన సరసహృద్యపద్యభూషణములగు ప్రబంధ గ్రంథ కుసుమములనైదింటినైనను సమర్పింపఁ గలిగినందులకుఁ సంత సించుచున్నాము. ఈప్రాచీనప్రబంధమునునికిని దెలిపి, శ్రీకవి గారిచే మాకిప్పించి యీపీఠికావిషయమును మాకు వ్రాసియిచ్చి యుపకరించిన బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారికి మాకృతజ్ఞతాపూర్వక వందన సహస్రము లర్పించుచున్నాము.

విభవ వైశాఖి. } గంటి. సూర్యనారాయణశాస్త్రి,
సంపాదకుఁడు.

శ్రీః

శృంగార సావిత్రి

ప్రథమాశ్వాసము

శ్రీ అవధరింపుము పాండవేయాగ్రజునకు
నవలికథయందుఁ గల్గువృత్తాంత మెల్ల
నానుపూర్విగఁ జెప్ప నమ్మౌనిచంద్రుఁ
డింపుపలుకుల మై పులకింపుచుండ.

గీ. మద్రదేశాధినాథుఁ డమ్మాడ్కి నుగ్ర
తపముఁ జేయుచు నుండఁగ ధరణినాథ,
స్వర్గమునఁ గొన్నివింతలు చాలఁ బొడమె
విన్నవించెద నవి యెల్ల విస్తరించి.

మ. అటువైయేవురువేలుపుంగలుకు లో
య్యారంబుగాఁ గుల్కఁగా
వరుసన్ ముప్పదిమూఁడుకోట్లుసురలున్
వర్ణింపుచుం గొల్వఁగా

స్థిరవాక్యంబుల నారదాదిమును లా
　　శీర్వాదముల్ సేయఁగా
నెఱనీటై యలపాకశాసనుఁడు దా
　　నిండోలగం బుండఁగన్.

సీ. ఎదురైనచోఁ బేరు లేమియే మ్మని వేఁడ
　　మఱియేమి లే వన్ని మంచి వనుచు
నయ్యాకుఁ బైన మా నని జయంతుఁడు వేఁడ
　　విన్నవించెద నంత కున్న దనుచు
నన్న మా కేమంటి వనుచు మేనక వేఁడ
　　నీదాఁక వచ్చెనే నిలుఁవు మనుచు
వాఁకిటికొల్వు లెవ్వఁడ వంచుఁ దను నాఁగఁ
　　గన్నుఁ గానరె యంచుఁ గదుముకొనుచు
నిలువ కెవ్వరిఁ జూడక తెలివి లేక
యించుకించుక దగ వగరించుకొనుచుఁ
బాకశాసనుహుజూరునందాఁక నొకటఁ
జారుఁ డొక్కఁడు బిఱబిఱఁ బాఱుతెంచి.

గీ. స్వామి, యవధారు దేవతాసార్వభౌమ,
స్వర్గసింహాసనాధ్యక్ష, వసుధ నన్న

బదరికాశ్రమమందుండి యిదిగో యిపుడు
వెడలి వచ్చితి నొకవార్త విన్నవింప.

గీ. గాలి చొరరాకయున్న యక్కాననమున
నొక్కనృపుఁ డెవ్వఁడో కాని యుగ్రతపము
సేయఁ గూర్చుండె నాతపస్స్థితికి నాక
వనము నీఱయ్యెఁ గువలయం బనువుదప్పె.

సీ. ఏమి కావలె నంచు నెదుటఁ దోఁచి విధాత
యెంత వేఁడిన వచియింపఁ డయ్యె
వరము లిచ్చెద నంచు హరిమ్రోల వేంచేసి
లె మ్మన్న నింత చలింపఁ డయ్యె
ఫల మొసంగితి నంచు భవుఁడు ప్రత్యక్షమై
మొనసినఁ జే యెత్తి మ్రొక్కఁడయ్యె
చాలు మెచ్చితి నంచు శాంభవి యటు నిల్చి
చేయి చూపినను వీక్షింపఁ డయ్యె

విబుధకులనాథ, తపము నా విన మొ కన మొ
నాటితరమైన తపముచందంబు గాదు
తెలియఁ గోరిక యెద్దియో తేటపడదు
వింత యై తోఁచె నేమని విన్నవింతు.'

క. అన విని యేమేమీ యని
పని యిది బాగాయె నని తపంబులవింతల్
ఘన మాయె నని సురోత్తముఁ
డనియెన్ దనయంతరంగ మవియం గలఁకన్.

ఉ. సమ్మతి మిమ్ము నమ్మి తగు
చారు లటంచును వేగుపంపి నే
నెమ్మది నుంటి నేనునుచు
నేఁ డెఱిగింపఁగ వచ్చి తీవు వాఁ
డెమ్మెయి నుండు నేపదవి
కెవ్వరిఁగూర్చి యేతపంబు భా
వమ్మునఁ జేయఁ బూనె నొక
వార్తయుఁ జెప్పవు పోలఁ బొందుగన్.

క. అని ముందు వెనుక తోఁచక
మనమునఁ గళవళము దోఁపమునకిఁక భీతిఁదన్
బని యే మని తను వేఁడిన
మునుపుగఁదలపోసివినయమునగురుఁడనియెన్.

గీ. ఓసురాధినాథ, యోజింప నేటికి
వానితపము పెంపు వాని తెంపు

తెలియ విన్నయపుడె తెల్లమిగాఁ దోఁచె
నింతతపము సేయ నెవ్వఁ డోపు?

క. విశ్వామిత్రుఁడు గావలె
శాశ్వతసామ్రాజ్యపూజ్యసంపన్నిధి యా
నశ్వపతినృపతి గావలె
నీశ్వరునకు వశమె తపము లీవిధిఁ జేయన్.

గీ. కౌశికుఁడు గాఁడు నేఁడు నాకడకు వచ్చి
మేనకకు దానుఁ గుజరాతిమేలికోపు
లెత్తి చేరువ వేసితి నింతసేపు
సాముచూడంగ రమ్మని చలముసేసె.

ఉ. కావున మద్రదేశజన
కాంతుఁడ కావలెఁ గాక యున్నచోఁ
నీవును నే నెఱుంగ ధర
ణీపతి కెవ్వని కింతసాత్త్విక
శ్రీ విలసిల్లఁగాఁ దపము
సేయ సమర్థత గల్గు నందుపై
దేవరచిత్త మేక్రియఁ బ్ర
తిక్రియఁ జేసెదొ చేయు మంచనన్.

క. మంచిది యని నికటతట
ప్రాంచచ్చంచలదృగాననాంబుజములపై
నించునల తేఁటిదాఁటుల
నెంచం దగుచూపు లించుకించుక నిగుడన్.

ఉ. అందఱిఁ బాఱఁజూచి యమ
రాధిపుఁ డిందఱిలోన నెవ్వ రా
టందును బాటయందుఁ జదు
వందును మించినజాణ లట్టివా
రందుకొనుందు వీఁడె మన
నందఱు మోములు చూచుకొంచు నీ
వందుము నీవ యందుకొను
మందు రెటుం జెయి చాఁప రెవ్వరున్.

గీ. అటు లిటులు చూచి వారిత్రోక్కుటలు సూచి
యెన్నఁటికి నాటపాటలవన్నె లనుచుఁ
గంకణఝుణంఝుణధ్వనుల్ గ్రమ్ముకొనఁగ
నిగ్గిడి మేనక కేల్ దోయి మొగిచి నిలువ.

శా. ఔనే మేనక, వన్నెఁ దెచ్చితివి వి
శ్వామిత్రజాగ్రత్తపో

హానిం జేసినదాని కెంతపని నీ
వాపాటచే నాటచే
నాసం బూనక యున్న నొండొరులచే
నౌనే నినున్ మాన కా
మానుల్ నీనుదు మోవిపావకములన్
మైవెంతు రెల్లప్పుడున్.

క. తలవంపు లాయె రంభకు
నలతారకు మోము తెల్ల నాయెను మిగులన్
గళ దఱిగెను శశిరేఖకుఁ
గలికీ, నినుఁజూచి విడెముఁ గైకొను మింకన్.

క. కంతుని వసంతు రజనీ
కాంతునిఁ బవమానశుకపిక ప్రకరములన్
గొంతసహాయము సేసెదఁ
గాంతా, పనిగొమ్ము పొమ్ము క్రమ్మఱ మంచున్.

గీ. ఉడుగరయుఁ గొన్ని సొమ్ములు విడె మొసంగి
పసుపుపావడ పైఁడందె పచ్చపూలు
గెలిచివచ్చిన నొసఁగెదఁ బలుకు లేల
యతివ, యిది మాటవాసి పొమ్మంచుఁ బనుప.

చ. తొలఁకెడుచిన్ని లేనగవు
తోఁ గరతోయజముల్ మొగిడ్చి ము
ద్దులనుఁ జెక్కుటద్దముల
తోఁ గళతో మరుఁ డెత్తు పువ్వుగు
త్తులవలె నున్న చన్నుఁగవ
తో వగతో విడఁబాటు నీటు రీ
తులఁ దగుచూపుక్రొందళుకు
తోఁ జెలితోఁ దిరిగెన్ గిఱుక్కనన్.

క. ఇరుగెడల నూడిగంపుం
డెఱవలు మరుఁ జెక్కుపువ్వుఁ దేరులవలెఁ జన్
గిరుల నిడుముత్తైసరులన్
విరులం దగుజడలు మెఱయ వెంబడి నడవన్.

గీ. తురగముల నెక్కి మధుఁడుఁ జందురుఁడు దెరల
మదపుటేనుఁగుపైఁ బవమానుఁ డరుగఁ
దనబలముతోడఁ బారియందలములోనఁ
గమ్మవిలుకాఁడు రా మేనకావధూటి.

క. తానును దనచెలికత్తెలుఁ
బూనుకొని విమానమెక్కిఁ బోవఁగనిలు వో

మేనక, యని కౌశికముని
తో నరిగెఁ బొజ్జ గదల దోవతి వదలఁ.

గీ. అరిగి పయ్యెదకొంగు చే నదిమి పట్టి
యెట్టు వచ్చితి వని బుస గొట్టుకొనుచు
నలుక నేమేమొ యనఁ బోయి యంతలోన
నతివనగుమోముఁ జూచి దీనతను బలికె.

సీ. ఇంతి, నీ వేవేళ నేమి గావలె నన్నఁ
దప మొల్లఁ జెటిపి నీతలఁపుఁ దీర్తు
నెలఁత, నీ వొరుఁ గూడి నేఁడు గూడ దటన్నఁ
బాతి చుట్టుక నీదుపడుకయిల్లు
వనిత, నీపడుచుల కెన లేనికోపుల
చేరున వేసి మెచ్చింతు నిన్ను
కలికి, ని న్నెవ్వరుగా దన్న వానితోఁ
జే సాఁచి జగడముల్ సేయఁ జొత్తు
నింత దయవాఁడ నగుటచే నెంత కైనఁ
బూని పెద్దతనం బెల్ల బూదిఁ గలిపి
జపతపంబులు విడనాడి జడుఁడ నైతి
*వెలఁదికడ నీరు గానైతి వెఱ్ఱి నైతి.

* (వెలఁది నీకరి గాపైతి వెఱ్ఱినైతి)

ఉ. అక్కట! నీవు నన్ను విడ
నాడి చనం బద మెట్టులాడె? నే
నెక్కడ నిల్తు; నిల్చి మఱి
యెవ్వరిఁ జూతును; చూచి ప్రాణ మే
నిక్కము గాఁగ నేకరణి
నిల్పుదు; నిల్పిన లాభ మేమి? నీ
వక్కఱ నైనదాన వని
హా! మది నమ్మితి దేహ మమ్మితిన్.

చ. ఒకరికిఁ గాక పోతి నని
యుస్సురు మం చన నింత యేల నే
నొక టని నీవు నొక్క టని
యున్నదె దేహము నీయధీన మం
చొకవగ పావురాపలుకు
లొయ్యఁ జెవిం జొరఁ జేసి క్రొమ్ము క్రొ
మ్మెకటఁ గదించి చన్నుఁగవ
నొత్తి చుఱుక్కన మోవి నొక్కుచున్.

గీ. వంత విడు నేఁడు రే పట వత్తు ననుచుఁ
గొంత లాలించి తేలించి కుస్తరించి

మునిజనవిరించి మరలించి ముదము గాంచి
మేన బోటులుఁ దాను విమాన మెక్క.

చ. మదనుఁడు తోడ రాఁగఁ బవ
మానుఁడు ముంగలఁ బోవఁ జంద్రుఁడున్
బెదరక యింత నంతఁబయి
పాటున గ్రమ్మక రా వసంతుఁ డా
మదశుకశారికాపిక స
మాజముతో నెలగోలు గాఁగఁ బో
నదె యిదె యంచు నాబదరి
కాశ్రమభూమికిఁ జేరి రయ్యెడన్.

క. ఒకగుజ్జుమావిక్రిందను
మకరాంకునితోడఁ దాను మంతనముగ మే
నక కొంతసేపు యోజన
ప్రకటించి, దృఢీకరించి, పచరించి వెసన్.

గీ. చెలియ కైదండ గొని లేచి బలము నీవు
నిలిచి రమ్మని మరుని కన్గీటి బోటి
తానుఁ దనమేళమును గూడి తపసిపల్లె
నల్లనల్లనఁ జేరఁ బో నాడ నాడ.

సీ. అలదేవపూజకై యగ్రోదకంబులు
గొనివచ్చు నేనుఁగుగుంపుఁ జూచి
మొనసి పార్థివలింగమునకు మెత్తనిమృత్తి
కలు మోచుచును పందికదుపుఁ జూచి
హరిసమర్పణకునై పరిపక్వఫలరాజి
వెసఁ దెచ్చుభల్లూకవితతిఁ జూచి
గుమిగూడి శివపూజకొఱకు దూర్వాంకుర
మ్ములు దెచ్చు లేఁటిపిల్లలను జూచి
వెఱచి తల యూఁచి యూర యీవింతవగలు
కన్నవిన్నవి గావు లోకంబునందు
నన్నిచట నేమిగాఁ జేయనున్నవాఁడొ
దేవుఁ డీకనేఁటి కని మేనకావధూటి.

క. అటుచని ముందటఁ గనె నా
వటమగు నొకవటముక్రింద వాడినమొడలున్
గటిదాఁక వ్రేలుజడలున్
జటిలినమైబూదిపొడలు చెలువగుతపసిన్.

క. పొడగని గడగడ వడఁకుచుఁ
గుడిమెడమల మెలఁగుపడఁతిగుంపులఁ గేలన్

గడ కనిచి నిలిచి యించుక
తడవు విలోకించి యిది గదా తపమన్నన్.

ఉ. మౌనము జ్యోమ్ముల్లో నిబిగు
(మానము నందపుమేనినిగ్గు) సి
గ్గూనినమోము సై కదల
కుండుదృఢం బర మోడ్పుఁ గన్ను లా
రా! నుతియింపఁగా వశమె
రాజకుమారకుఁ డౌట నంత ము
ద్దైనతపంబు చేసెడి న
యూరె యొయారము (మీఁజనీపిధిన్)

సీ. సొగసైన నామోముఁ జూడఁగల్గినఁ జాలుఁ
గలువతూఁ డున్నాఁడు కడమ కెల్ల
నునుదావియూర్పుమూర్కొనఁగల్గిననుజాలుఁ
బనమానుఁ డున్నవాఁ డపలి కెల్ల,
గలుకుచూపు లెఱుంగఁ గల్గినఁ జాలును
గొనితూపు లున్నవి కొదవ కెల్లఁ
నింపుఁబల్కుల నాలకింపఁ గల్గినఁ జాలుఁ
జిలుకచా లున్నది వెలితి కెల్ల

సనుచుఁ దలపోసి తత్తరంబును దలంతు
నయము వినయంబు దోఁపఁ బంతంబు చూప
సమయ మని వారివారి హెచ్చరిక నునిచి
ముకుళితాంజలి యై మౌనిమ్రోల నిలిచి.

క. ఆటల పాటల మాటల
తేటల నీటులను నగవుఁ దేలేక వితా
పా టూయెఁ జెవిటిముందటఁ
జాటించుచు సంకువట్టు చందం బయ్యెన్.

మ. (అనువొందన్ మునుముంద గుబ్బచను) లొ
య్యారంబుగా గొల్లచేఁ
గొని పో మీటుచు ముత్తెపున్ సరుల చి
క్కుల్ చక్కఁగాఁ దీర్చుకోం
చు నునుంజెక్కునఁ జేయి సేర్చి మొగమ
చ్చోచ్చి వాంచి పాదాంగుళం
బున (నేలన్ విలిఖించుచాతపసి) మో
మున్ దీనతన్ జూడఁగన్.

ఉ. అంతట దైవయత్నమున
నమ్ముని తెప్ప లొకింత విచ్చి గో

రంత ప్రపంచముం గనిన
నంతఁ దళుక్కనఁ దోఁచె మేనకా
కాంత పసిండిమేను గల
కాం (చిరవంబుని మేనివల్పు దా)
నంత వడిన్ ఘటించుతప
మాకరణిం ఫలియించెనో యనన్.

క. మగనీటూ నగుబాటూ
మొగమోటూ లేక తపసి మురిపపునవలా
నగుచిన్నెలు బిగిచన్నులు
జిగికన్నులు (నరసి మురిసి జిలజిలఁ బడియెన్).

ఉ. ఫెల్లుగ గంపుతుమ్మెదల
పిండులు మ్రోసెను తూరిశారికల్
గొల్లనఁ గేక వేసె నల
కోయిలగుంపులుఁ గూసెఁ జల్లనై.
మెల్లన మందమారుతము
మీఁదికి డాసెను (మాటిమాటికిన్)
గొల్లలుగాఁ దపస్వి విరి
గోలల నేసెను మారుఁ డయ్యెడన్.

క. వెడవిలుతుం డప్పుడతుక
కుడియెడమల బెళకి చూచు కులుకుంజూపుల్
విడి సురియలు గాఁ గొని ముని
పడెఁ బోడుఁడని(యాన సైన్యపటలికినొసగెన్)

ఉ. క్రమ్ముల సొమ్మసిల్లి నృప
కుంజరమౌని యొకింత లోన ధై
ర్యమ్మున సేద దేరి విన
యంబున మ్రొక్కి నుతించు వేలుపుం
గొమ్మను జూచి మోహలుక
గుబ్బెత, యెవ్వరి దాన వీవు నీ
వెమ్మెయి నన్ను నొంచుటకు
నేమికతం బెఱుఁగింపు మం చనన్).

గీ. కొప్పు చక్కఁగ నొత్తి ముంగురులు దువ్వి
జాఱుపయ్యెద సవరించి జగ్గు మిగచి
మెఱుఁగుకమ్మలు తళుకుముంగరయుఁ గదల
మొలకచిఱునవ్వు గులుక నా (కలికి పలికె).

ఉ. ఓమునిరాజ చంద్ర జగ
దున్నతసన్నుతకీర్తిసాంద్ర వే

నే మని పేరు నేనె వచి
యింపుదు మేనక యందు రంభలున్
శ్రీమహనీయుఁ డైనసుర
శేఖరుకొల్వున నున్నభోగపుం
దామరసాక్షులం బిరుదు
దాల్చినదాన జగం బెఱుంగఁగన్.

సీ. నలువ దా నెక్కునందల మంపి పిలిపించి
వీణియ నాచేత విన్నమాట
హరుఁడు నే వినిపించుదురుపదానకు మెచ్చి
తొడమీఁదఁ గూర్చుండు మనినమాట
హరి పిల్చి నాచేత నభినయంబును జూచి
తనయొద్దఁ గొలువుండు మనినమాట
నారదపర్వతుల్ పోరి తమ లయకోస
మ్మై తారతమ్యంబు లడుగుమాట
మున్నువినియుందురే కదా నన్ను నేనె
పొగడుకో రాదు గాక యోపుణ్యమూర్తి,
యమరనాథుహుజూరుపాత్రముల కెల్ల
గుండెలో గాల మనిపించుకొంటి నేను.

క. వెంబడి నాపయి మాత్స
ర్యంబులు పెరుఁగంగఁ గూడి రంభాదిసతుల్
తుంబురునిం బిలిపించిన
తంబుఱయును దాను నతిముదంబున వచ్చెన్.

ఉ. వచ్చిన నచ్చరల్ వడిగ
వానికి బోధన సేసి కొల్వునం
దెచ్చి ప్రతిష్ఠ గా నిడిన
దేవర, యే మని విన్నవించెదన్
ముచ్చట దీర రక్తిగాన
ముద్దులు గుల్కఁగ గోటివాద్య మే
యొచ్చెము లేకయుండ మఱి
యున్ మఱియున్ వినిపించె వింతగన్.

చ. ఘనమును రక్తియుం దొలఁకఁ
గాఁ దగుగీతములుం బ్రబంధముల్
మునుపుగ రాగముల్ పదము
లుంబయువిూటు (ఱు)పొలంబుఁదెచ్చుచో
మనమున మెత్తుఁ గాని యొక
మాటను నేఁ దల యూఁచ నైతి వెం

టనె మఱి మాట మాట జగ
డంబు ఘటించెను నాకు వానికిన్.

క. నీ వెంతని నీ వెంతని
దేవేంద్రునిసముఖమందుఁ దీరనిపో రై
య్యావేళఁ బులిమి పుచ్చక
నే వచ్చితి నాదు వెంట నే తుంబురుఁడున్.

ఉ. ఇంటికి వచ్చి యొంటిఁ బడ
కింటను నన్నుఁ గవుంగిలించి నీ
వంటిరసజ్ఞురాలిని ది
వంబునఁ గాన నీఁకేల నన్ను నీ
బంటుగ నేలుకొ మ్మనుచుఁ
బైఁ బడె బైపయి నున్నదాన నై
యుంటను నేనునుం దగిలి
యొంటిని జంటగఁ గూడి వానితోన్.

క. గాయకుఁ డౌటను రతులం
గాయకుఁ డై మిగులఁ గళలు కరఁగించుచు నా
కాయం బెల్లను దనకడ
కాయంబుగఁ జేసికొనియె నది యేమందున్.

ఉ. వలపుల కేమి ముం దెఱుఁగు
　　వారికి నూరికిఁ గాక పోతి ర
చ్చలఁ బడి మేలువాఁ డనఁగఁ
　　జాలినకౌశికమానితోఁ గదుర్
బలుకనె సైఁచ దాయె నట
　　పల్కులు చూచి సహించ లేక పై
నలుగుచు మండి మండిపడి
　　యమ్మని యూఁదక వాదు కిట్లనెన్.

ఉ. ఓసి దురాత్మురాల, లెప
　　మూరకె బూడిదపాలు చేసి నీ
వాసము చేరి నిల్చి యొక
　　వాసికి వన్నెకుఁ గాక పోతి నీ
దోసము గాదు నీకుఁ గల
　　తుంబురుపొంగణఁగింప కున్న నీ
దోసమె కాక యం చలుక
　　తో నొకతో యముఁగాఁగఁ జూచుచున్.

గీ. నేఁడు మొదలుగ నెవ్వనితోడ నైనఁ
బలికితేనియుఁ బ్రాణాన కలుగువాఁడఁ

గాక యొకఁడు వహించుకోఁ గలిగనేని
యెన్ను మా బ్రహ్మ నైన నిట్టట్టు సేతు.

క. అనుమాటలు సవసవగా
విసెనో వినలేదొ యంత వీథులలోనఁ
జన వెఱచి యొదుగసాగెఁ
బనివడి తుంబురుఁడు దొంగబంటుంబోలెఁ.

సీ. ముచ్చటకైనఁ దుంబురుఁడంచుఁ బేర్కొన్నఁ
గినుక నాఁటికిఁ బ్రాణమునకె తెగును
తంబుఱ గోటివాద్య మొకింత విను మన్న
నిల్లెల్ల బెదరంగ గల్లురు మను
నుబుసుపోకలకు నై యున్నరు మన రాదు
దయ యంచు నాఁ డనర్థంబు సేయుఁ
బాటించి విరహంబు పదము పాడఁగ రాదు
తీవనిపోరు నల్ తిండి సేయు
గడియసే పిందుద్రక్రోలుపునఁ దడయ రాదు
చెట్టపట్టుక బాసలు సేయు మనును
కంటికిత వైనవారితోఁ గలయ కుండ
నొంటి మఱి కాఁపురానకు నుండవలసె.

గీ. పోటుబంటులు కోటానకోటు లోకటఁ
గ్రందుకొని సందడిలునాదుమందిరమునఁ.
బాముపలె మాని యెన్నఁడు పాదుకొనియె
నదిమొదల్ పోతుటీఁగయు మెదలదయ్యె.

మ. ఒకనాఁ డాబలభేదికొల్వునకుఁ దా
నొంటిం జనం ద్రోవఁ గా
చుక పొం చుండినతుంబురుండు స్వగా
సూచించినం జూచి యిం
చుకసే పూరక బెండుబొమ్మక్రియ న
చ్చోఁ జబ్బుగా నిల్చి ని
ల్వక పై వ్రాలితిఁ గ్రాఁగి యున్నతను వె
ల్లం జల్లనై జుమ్మనన్.

ఉ. వాఁడును గాఁగిలించుకొని
వాడినమో మెద మోపి కొప్పునం
గూడఁగ ముంగురుల్ గొనబు
గోళ్ళను దువ్వుచు నామనం బిఁకం
జూడఁ గరంగు చున్న దను
చుం గరముం దనజొమ్ము సేర్చి మ

ల్లాడుచు నెంత చేసె ముని
    హాయని నా కనియెం బ్రియంబుగన్.

ఉ. మేనక నిన్నుఁ బాసి యిఁక
    మేనకటా నిలుపంగఁ జాలనన్
గ్గానక నీవు తాళి వటు
    గాన కడున్ సొగ సైనవేడుకన్
మానక యుండకుండ నవ
    మానకరుం డగుదుష్టమౌని కో
పాన కడంగి నీపెదవి
    పానకముం జవి చూపి తెంతయున్.

సీ. సత్యసంధుని హరిశ్చంద్రునంతటివాని
    మాలను గొలిపించుమంతు గాఁడె
నారదమౌనియంతటివానిఁ జెలిచేసి
    బిడ్డలఁ గనిపించు పెంకె గాఁడె
తనుఁ గన్నబ్రహ్మయంతటివాని సృష్టికిఁ
    బ్రతిసృష్టి కల్పించుభ్రష్టు గాఁడె
యిదిగో యీయున్న దేవేంద్రునంతటివాని
    దూఱు సేయ ఘటించుద్రోహి గాఁడె

ర్వాచవు ట్టను పేరుమాత్రంబ కాక
సమయమున దుష్టమాంసము సాగమెసవు-
నీవు విడిచిన వాఁడు నిన్ విడువఁ డింక
వానిపై నైన నుడువండు వాసవుండు.

క. నను వలసియున్న గాథే
యుని నేస్తము విడువ వలసి యున్నను నీకున్
వినిపింతు నొకయుపాయము
వనితా, కడ తొలఁగియుండ వలెఁ బదిపూటల్.

చ. తొడిబడి యెడ కేఁగినను
దోడనె వాఁడును రాక పోవఁ డె
య్యెడఁ జని యున్న నిన్ను వహిం
యించుకొనం గలవానిఁ గాన మా
పుడమి భరించునశ్వపతి
పొంతకుఁ బొమ్మతఁ డైనఁ బ్బాని నిన్
విడువక వీఁకతో వెనుక
వేసుకొనం గలఁ డెంచి చూచినన్.

గీ. శాంతి నెప్పుడు బదరికాశ్రమమునందు
నుచితభక్తిఁ దపోవృత్తి నున్నవాఁడు

గరుణ గలవాఁడు సత్యంబు గలుగువాఁడు
పొమ్మని వచింప నింటికిఁ బోవకపుడు.

చ. కట్టినకాసెతోఁ జిటులు
గంధముతో నరవాడుపూలతోఁ
బెట్టినసొమ్ముతోఁ జెమట
వెట్టినకస్తురిజాఱుబొట్టుతోఁ
బట్టినబోటితోఁ దోడుగు
పావలతో నోరుతోడఁ దెల్ప కే
నిట్టె బిరాన వచ్చితి నిఁ
కేకరణిం గరుణించి ప్రోచెదో.

క. శరణాగతరక్షామణి
బిరుదాంకా భామినీనవీనమృగాంకా
కరుణింపుము నాతహాతహ
మఱచింపుము కినుక లేక మన్నింపు మొగిన్.

క. విశ్వమున నీసమానము
విశ్వామిత్రుం డటంచు వినుతింతురు గా
నశ్వపతినృపతి వర, మ
ద్రేశ్వర, ప్రాసాన కందు రేమొ కవీంద్రుల్.

తెలంగాణ విశ్వవిద్యాలయము

చ. అని చిఱునవ్వు నవ్వి వని
తా, యిది యెంత ప్రయోజనంబు నిన్
గనుఁగొనఁ జూడఁగాఁ గలఁడె
కౌశికుఁ డింకఁ దలంతు మాను మే
యనువున నెన్నినాళ్లు మన
సైన సుఖంబుగ మావనంబునన్
గొనబున నుండు నోపనుల
కున్ విడనాడ మరాళకుంతలా!

క. ఇం దుండు మనెడు సందునఁ
జెందొవతూపులను రెండుచేతుల నిండన్
క్రొందలిరాకుజిరాదొర
ముందు వెనుకదోఁచకపుడు మునిశళ గొసఁగన్.

చ. కలికి నెగాదిగన్ గని యిఁ
కం దపముం జప మంచు ఛాందసం
బులు తలపెట్టినం మనసు
ముందటిరీతిఁ దదేకనిష్ఠ నై
నిలువదు తీరినప్పటికి
నేర్చుగతిన్ దప మోపినంతయున్

సలుపఁగ వచ్చు నీవనిత
నాఁటికి వచ్చునె ప్రాణ మిచ్చినన్.

చ. నెపమునఁ బూర్వజన్మమున
నేను ఘటించుతపఃఫలంబు గా
కిప్డు ఛొానర్థించునట్టితప
మింతటిభాగ్య మొసంగ నేర్చునే
తపమును సంధ్యయుం జపముఁ
దానము దానముఁ జేయు టెల్ల నీ
చపలమృగాక్షి లేబిగువు
చన్నులఁ గ్రొన్నెల నుంచనే కదా.

సీ. ఈకాంతచిగురుమో విసుమంత చవిగొన్న
నమరేంద్రుతోడఁ బోరాడ రాదె
ఈబోటిచుఱుకుచూ పేపాటిపాటిన
నించువిల్తునిఁ గలహించ రాదె
ఈచానతేటప ల్కేమైన దొరకిన
బ్రహ్మతోడను వాదు వెట్ట రాదె
యీలేమ పసిఁడిమే నెన నూనఁ గల్గిన
హరికిఁ గోలారిక మంప రాదె

దీనిఁ బొసఁగించి బిగువుసందిట గదించి
కళలు గరఁగించి చొక్కించి గారవించి
మిగులఁ దేలించి లాలించి వగలుమించి
పంత మలరించువాఁడు సౌభాగ్యశాలి.

చ. అనువుగఁ బంచభక్ష్యపర
మాన్నము లుంచి భుజింపు మన్న నో
ల్లనియవివేకి యేజగము
లం గలఁడే తనపాలిదైవ మీ
వనితను జూపి యింకఁ దడ
వం బని లే దని కొంతతత్తఱం
బును దమకంబునుం బొడమ
మోహమునం జెలితోడ నిట్లనున్.

చ. చిలుకలకొల్కి, మా కొకవి
శేషము తోఁచెను నీవు తెల్పు పే
ల్కుల నల గాధిరాజుకొడు
కుం భ్రమియించినదాన వీవు నీ
జిలిబిలిమాటలుం సొలపుఁ
జిన్నెలు మ మ్మిఁక నేమి సేయునో

తెలియదు నేఁడు నన్నుఁ గడ
తేర్పుము నేర్చిన నేర కుండినన్.

క. మెప్పుగ నినుఁ గాపాడుట
కొప్పితిఁ బాపమును బుణ్యమున్నది నీచే
నిప్పుడు తుంబురు నీడకుఁ
దెప్పించు మటన్న మేము తేలేము సుమీ!

చ. అని యొకచిన్నిముద్దులయొ
యారపుజూదపుఁదేటనవ్వుతోఁ
గనుఁగొన మురువు ముంగరయుఁ
గమ్మ తళుక్కున మోముఁ ద్రిప్పి వ
చ్చినపని చూడఁగాఁ గడమ
చేసెద రార బళా యటంచు సి
గ్గున నడయాడుదానివలెఁ
గోమలి యవ్వల నివ్వలన్ నిలన్.

క. తిలకించి తపసి ముత్తెపెము
తిలకించిన నారువోయుతీరున మేనుం
బులకించిన నిలఁ జాలక
పలికించెద బోటి ననుచుఁ బదరుచు ననిమెన్.

గీ. దాఁచ నేటికి బోటి, నిన్ జూచినపుడె
యిదిగో చూడుము సాత్త్వికం బుదయమయ్యె
సుదతి, రాజస మింతగాఁ జూప వలెనె
యింత చేరియుఁ దామస మింత యేల ?

సీ. చెలియ, వాతేఱ తేనె చిందిపో నంచునో
నో రూర నొక పల్కు నుడువ వేల ?
పొలఁతి, నీచూపుఁదూపులు దుయ్యెనంచునో
సొగసుఁగ్రీఁగంటను జూడవేల ?
యింతి, చన్జక్కవ లెగసిపో నంచునో
నురమున నడ్డకే లుంచ వేల ?
తరుణి మారుని యేటు దాఁకు నటంచునో
నిలిచినచో నింత నిలువవేల ?
కాంత, జడుఁ డటంచునో న న్నొకింత నైన
నించువిలుకానిరతిఁ గరుణించ వేల?
చామ, యిదిబై లటంచునో సైగఁ గాఁగఁ
గ్పురపుటనంటిచాటు కేఁగంగ నేల?

క. కాక మదిలోనికోరిక
మాకుం దెలుపంగఁ గలది మఱి యే మైనా

యేకాంత మొకటి గలదో
కోకస్తని దెలుపు మనుచు గొబ్బున లేవన్.

చ. కదలిక చూచి నాతలఁచు
కార్యము దారి ఫలించె నంచు నా
మదగజయాన లేనగవు
మాటికి మోమునఁ దేట లీనఁ దా
నెదురుగఁ జేరి మీర లిది
యేమి తలంచితి రింతకంటె నా
మది గల దైన నే వెఱతు
మానులతోడుతఁ బొందు సేయఁగన్.

చ. నునుమును పెందు లేనిప్రియ
ముల్ సవరించి యొకింత లోఁగినన్
వెనుక దిశించి చూడ రవ
నిన్ మగవారల నమ్మరాదు నా
మనమున నంతగా వలయు
మాటలు గల్గిన నేటిమాత్ర మా
సనవిలు కాని కేళికల
నన్ మెఱయించెద నంచు సిగ్గునన్.

చ. కులుకుచు మోము వాంచు నదె
    కోపము చేసెదవే యటంచు మై
పులకలు వోవఁగాఁ జుబుక
    ముం గొనగోళ్ళను సోఁక నొత్తి చె
క్కులు కబళించి ముద్దు గొనఁ
    గొంకుచు నల్ దెసఁ జూచి యంతటన్
నిలువునఁ గౌగిలించుకొన
    నిల్వక యమ్మునిరాజు వేడుకన్.

ఉ. పాయనికొంగిటన్ రవిక
    పక్కన విచ్చినఁ జన్నుదోయి కే
ల్దోయిఁ గదించి చొక్కి యటు
    తోఁచక తూఁగెను మోహవార్ధి నా
చాయ మునుంగ కుండిన వె
    సం దరిఁ జేరనుపాయ ముంచ్చి నం
దీయనికుండ లానుకొని
    యీఁదుచు తేలుచు నున్నపోలికన్.

ఉ. అంతట తాళలేక యొక
    యందపు లేఁబొదరింటిలోని కా

యింతిని సమ్మతించుకొని
యేఁగి ముదంబున రాజయోగి యే
కాంతము గాఁగఁ గ్రొంజిగురు
టాకుమిటారపుశయ్యమీఁద న
త్యంతవినోదవైఖరుల
నందుచు నిండిన వేడ్కఁ జెందుచున్.

సీ. సుదతి బాగాలీయఁ జొక్కి పుట్టు నటంచు
విడువక పుక్కిటివిడెము వేఁడుఁ
గలికి ముద్దు లొసంగఁ గాక తీఱదటంచుఁ
గమ్మవాతెఱపానకంబు వేఁడుఁ
గొమ్మ లేఁజనుదోయి ఱొమ్మునఁ గదియింప
మనసు నాఁటఁగఁ గ్రుమ్ము మనుచు వేఁడు
బాల కేళికిఁ దన్నుఁ బ్రార్థింప మఱచిపో
యితి నంచుఁ బుంభావరతికి వేఁడు
సువిద చెవిలోనఁ గవకివకవలు గొణఁగ
నతివ, యిది మాకు నేర్పు మటంచు వేఁడు
మగువ కళ లంటఁ గరఁచి యేమరలు సేయ
నబల, యిది యేమి చేసితి వంచు వేఁడు.

క. ఈలీలఁ జిగురువిల్తుని
కేళిం బెనఁగొనుచుఁ గరలి కిలకిల నగుచున్
సోలుచు శృంగారాంబుధిఁ
దేలుచు రమియించి తనివి తీరక యంతన్.

సీ. పఱువనిపఱపుగాఁ బఱచినవిరుల్లచేఁ
బెన్నుపైనపొగడసంపెఁగలనీడ
నేడాకనంటుల కిద్దరద్దరి మోయు
పువుఁదేనెవాఁక చేరువలచాయ
మల్లెతీవల నల్లిబిల్లిగా నల్లిక
యింపైన లేఁ బొదరిండ్లలోనఁ
జలువ తెమ్మెర నించుకలువపుప్పొళ్ళచే
నీ కైనయిసుకతిన్నియలచెంత
నాడ నీడను వేడుకఁ గూడిమాడి
యచట నిచటను దమిఁ గ్రోడ నసఁగి కొసఁగి
నక్కడిక్కడ మల్లాడి యలసిసొలసి
ఘుదియ వైకుంఠ మై యుండె నంతలోన.

మ. నునుపుంజెక్కులఁ గ్రమ్ము లేఁజెమటబిం
దుల్ జార్చి గోటం జిటు

క్కనఁ బో మీఁటుచు జాఱుపయ్యెద చెఱం
    గుల్ చక్కఁగా నొక్కి చె
క్కిన ముంగుచ్చెలకొంగు దీసి దగతోఁ
    గెంగేలఁ గీలించి మో
హినిచందంబున నొక్కబోటి యటకై
    యేతెంచె శీఘ్రంబుగన్.

గీ. భ్రమసినటు లున్నమేనకాపద్మముఖికి
మ్రొక్కి నవ్వుచుఁ గొప్పులోఁ జెక్కుకొన్న
కాకిత మొసంగ శిరమునఁ గదియఁ జేర్చి
యంత గోట లకోట నొకింత విచ్చి.

క. వేయుంగన్నుల వేలుపు
సేయఁసిఖా చూచి ముద్దుచేతులచే నా
రా యిది దేవశిఖామణి
చేయుసిఖా యనుచు మెప్పు సేయుచుఁ జదివెన్.

సీ. శ్రీమన్మహాదేవసింహాసనాధ్యక్షు
    చతుస్సహస్రకటాక్షుజాల
వీక్షణాలంకార దక్ష రాక్షసశిక్షు
    ణా భువనత్రయరక్షణాప్రభావ

వైభవనిధి యైనవాసవుండు బిరుదు
పాత్ర నీమేనకపాలి కనుపు
పరమాణు విది నిన్న బ్రహ్మ విశ్వామిత్రు
నాడకుఁ బిలిపించి యతనిమీఁద

ముట్టినపిరాదుచేఁ దనముదల లేక
నాకమున కేఁగవలవ దన్నాఁడు గనుక
జులబులిఁకఁగూడ దీలే(రోఖా)ఖ చూచినపుడు
వడిగ మాపాద మాన రావలయు నీవు.

క. అని మెల్లఁగఁ జదువఁగఁ జ
ల్లనఁ దనడెందంబుఁ గలఁగ నమ్ముని ధరఁ దె
ప్పున వ్రాలె మొగలిజంబువ
గొని వెనుకై మరుఁడు కూలఁ గ్రమ్మె ననంగన్.

ఉ. వ్రాలిన నవ్వి మంచిదయ
వాఁడవు నేఁ డపురూర వింత నీ
పాలనె కల్గె నీసుఖము
పాటిది కాదొకో మాసుఖంబు నా
మేలి మొకింత యైన మది
మెచ్చవు నే నిలు సేరఁ గల్గుటే

చాలు శటంచు నెంచవు వి
చారము సేయుదు రయ్య, యిబ్బెడన్.

చ. అడలకు మింక నీవలసి
నప్పుడు ప్రేలెడుచీటి పంపినన్
దడయక వచ్చెదన్ నిజము
నమ్ముము నెమ్మది నంచుఁ జేరి తా
నడుగులమీఁద వ్రాలి విన
యమ్మున నిల్చినఁ గొంతసేపు తొ
క్కడఁబడి నవ్వుతో నొకవ
గం దలఁ యూఁప నదే నెపంబుగన్.

గీ. మరలి ముసిముసినవ్వుతో మరుఁడు దాను
నొకవిమానముపై నెక్కి యున్నవారిఁ
గూర్చుకొని వాసవునినిండుకొలువు కేఁగి
యంతయును దెల్పి బిరు దందె నచట మేన.

క. ఇచ్చటను రాజమునివరుఁ
డచ్చటఁ బో నిలువ లేక యది చేసినయా
తచ్చనలకు మచ్చికలకు
ముచ్చటలకు నదియెలోకముగఁ బరవశుఁడై.

సీ. తాన మాడుటె కాని మానె సంకల్పంబు
నీళ్ళు చల్లుటె కాని నిలిపె సంధ్య
ప్రే లెన్నుటే కాని విడుపుచేసె జపంబు
తడవు మ్రొక్కుటె కాని విడిచె భక్తి
ముక్కు పట్టుటె కాని గ్ర(డ)క్కు నోంకారంబు
మాన మొందుటె కాని మఱచెఁ దెల్వి
కన్ను మూయుటె కాని కనఁడు లో లక్ష్యంబు
ధ్యానించుటే కాని యాఁచెఁ దపము
కోర విన సోఁకఁ గన రుచిగొనను మూరు
కొనను మానియు మేన పల్కులును మేను
రూపు వాతెఱ మైతావి దోఁప మనము
చెవియొడలుకన్నుజిహ్వానాసికయుమఱచు.

క. కొంచించి నిలుప మన సా
పంచేంద్రియములనుగూడి బయలైద్రుముకఁగ
మించినచలమున మదిగుది
యించెఁగ వశవర్తిగాఁగ నింద్రియములతోఁగ.

చ. చెదరక తొల్త నొక్కటిగఁ
జెల్వపయిఁగ మది వాఱఁగాఁ జుమీ

యది యిటు త్రిప్పినేర్పన ని
జాంతరలక్ష్యము నందుఁ గూర్చి యా
పాదలికచేత వాయువులఁ
బూరకరేచకకుంభకంబులం
గదలిచి కుండలిన్ బోడవు
గా నిగిడించి తదేకనిష్ఠమై.

క. పొందుగ షోడశపద్మము
నందు మదిం దగులువఱిచి యానందముతోఁ
నందుంచినసావిత్రిని
జెందుచుఁగొన్నేండ్లు తపముసేయుచునుండెన్.

సీ. నిక్కి యించుక మేను నిగిడించి నిలుచుచోఁ
బటపట బ్రహ్మాండభాండ మగలుఁ
గుంభకంబున నొడల్ కొంత యుబ్బించుచోఁ
గుటకట దిక్కులు పెటిలి పడును
పట్టఁ జాలనిచూపు లట్టిట్టు పఱచుచోఁ
జిటచిట నడ వెల్లఁ జమిదు మండుఁ
బట్టి విడ్చుచు నట్టి నిట్టూర్పు పుచ్చుచోఁ
గిటగిటఁ గొండలు గిఱ్ఱఁ దిరుగు

నట్టిఘోరంపుఁదపము నాపుట్టుమొదలు
గట్టిగాఁ జూచియును గాన నెట్టిమెడల
నిట్టిమెడ నేను బోవ కున్నట్టులైనఁ
బుట్టు వింత యటంచుఁ దా నట్టె యవుడు.

మ. ఒరపుం దెల్లనిముత్తెపుఁ గాసరులతోఁ
నొయ్యారపుంజూపుతోఁ
గరఖట్వాంగగదాత్రిశూలమణిభ
క్కాఖడ్గగుచ్ఛాళితోఁ
విరులం జెల్వగుకొప్పుతో హిమము తీ
వింగెల్వ నొవల్వతోఁ
సరి మధ్యాహ్నమువేళ రాజమునికిన్
సావిత్రి ప్రత్యక్షమై.

క. నిలిచిన లోపలిచూపును
వెలిచూపొక లైవఁ జూచి వేడుకఁ బడుచుఁగా
జెలఁగుచు మ్రొక్కిన లెమ్మని
పలుమఱు దీవించి దేవి పలికెం గరుణన్.

గీ. తపము చేసితి వింత సంతానకాంక్ష
బ్రహ్మవ్రాసినవ్రాఁత తప్పంగఁ జేయ

నొకరివశ మూనె యొం డైన నోనృపాల,
కన్య నే నిత్తు నావంటిధన్యు నొకతె.

క. శతపుత్రలాభ మబ్బెను
సుతఁగరుణనుగొనుముగొసరఁజూడకుమిఁకనా
సతి కిడుము నాదుపేరని
యతిముదమునఁ జనియె నంత నంతర్హితయై.

ఉ. లేచి తపంబు నేఁ డిదె ఫ
లించె నటంచును మద్రరాజు రా
జోచితభూషణంబు లెద
నూని యనూనవిభూతిభాసితుం
డై చతురంతయానమున
నచ్చతురంగబలంబు గొల్వ లీ
లాచతురాంగనాకలిత
ధ్వజవిరాజిత మాపురంబొగిన్.

వ. ప్రవేశించి యంత మావంతుండు తెచ్చినయు
చ్చపుముత్యంపుజంపులం గనుపట్టినపట్టంపుటే
నుంగుపై నెక్కి సొం పెక్కి యుభయపా
ర్శ్వంబుల వింజామరంబులు వీవ ముందర

వందిమాగధజనంబులు కైవారంబులు సేయ
నంచలంచలఁబంచమహావాద్యంబులు సెలంగ
నుచితవాహనంబుల బంధువర్గంబులు రా
రాజమార్గంబులం జని చని నిగనిగనిజాతిమ
గరాతి చెక్కడపుచొక్కంపు కెంపుకంబంబుల
నిద్దంపుమిద్దెల నబ్బురంబులగు నుబ్బుచప్పరం
బులం దళతళలీనుదంతంపుబొమ్మలచెంతలవింత
వగల తొగలతెగలరాజాజగతులం బఱచి
నబురుసాతివాసుల నిరుగెడల మెఱయుమిటా
రంపుసూర్యపుటంపు బలుదిండ్లునింపుతలగడల
నొఱుంగు మెఱుంగుఁబోఁడులు వీణెలు కడ
నిడి వెడవిలుతుండు తెగ నిండం దిగిచి విడి
చినయురచందురువాతి పసిండిములుకులజగ్గుస
దిగ్గనంగులుకు మేనులుం గలికి నెన్నుదురులుం
దళుకుదళుక్కనక బిఱబిఱ సోరణగండ్లపజ్జ
లం జేరి కలువతోరణంబులవెంటం జంటతో
రణంబులుగాఁ జూచు వారిచూపుల కెదురు
కోలు పంపినపెంపున గుంపులకు నిగిడి
చూచుచు, నిచ్చ నిచ్చలు మెచ్చులు సెచ్చ

హెచ్చు పచ్చరాగచ్చుల నిచ్చలంపుబచ్చి
పచ్చికల తచ్చులాడుగోడల నాడనాడ ప్రీడ
లతో జలక్రీడ లాడు గొల్లకాపుప్రోడచేడి
యలు విడిచినమడుంగులు దొంగిలి చన్న
పొన్నతుదనున్న వెన్నునిచిన్నెలం బిత్తరిల్లు
చిత్తరువుల గ్రొత్తగ్రొత్తగా నత్తించిన ననలగు
త్తుల నుత్తిల్లి యల్లనల్లన నల్లిబిల్లిగా నుల్ల
సిల్లి తేఁటిపిల్లలపెల్లురవంబులకు వియ్యంబు
లగుస్తుతులం బొలుచు దంబుజలనాదంబుల
కొద్దిక లగుమద్దెలల సద్దులన ద్దణఁచి ముద్దులు
గులుక నజ్జగజ్జియలనినాదంబుల వినోదం
బులు మోదంబు లాపాదింప మించునబ్బు
రంపు సిబ్బెంపుగబ్బిగుబ్బెత లుబ్బున నాటక
శాలలు వెడలి యలరువిలుతుండు కాలి
గొలుసులక్ష దెప్పవం దప్పించి విడిచిన
కొమ్ముగత్తులం గలమదము నేనుఁగుల తెఱం
గునం గట్టినచనుకట్టులం బిగువుఁ బుట్టించుక
నొకరి కొకరు మునుకొనినడవం దడఁబడి
యడుగుల నడనడల జీరాడుగజ్జియలచేరు

లతో నీలంపురవలజాళువాఁ బోలుతలుపుల
కెలంకుల నిలిచి తొంగి చూచి సిగ్గు సిగ్గునఁ గా
గిఁబుక్కన మళ్ళిన నవ్వాకిళ్లవే గుంచిన
బాగున మనం బించుకించుక నిలువుచు, జంట
జంట లై యొండొంటికంటె మిన్నంటి నిగిడి
యుండుపసిండికుండలనొప్పు లుప్పతిల్లుకొప్ప
కప్పురాయుప్పరిగలతొగరుచిగురుల మిగుల
నగువగువగలఁ బగడపుజిగిమెఱుఁగులఁ బర
గు తెరచవికల మరకతపుతిరుగుతరుగుల సొగ
టాలాడుమెఱుంగుబోఁడు తేను గెలిచితి నేను
గెలిచితి నని గ్రక్కుగ్రక్కునం బక్కురాకాచె
క్కడంపుమెట్ల నేట్లు పడం బడిబడిఁ దిగుచు
మెచ్చు దెచ్చుకొన్న మేనకమిూఁది మచ్చరం
బునం గ్రచ్చఱ నచ్చటఁదిగి వచ్చినయచ్చ
రమచ్చెకంటులచొప్పునం దప్పక చూచు
తెప్పవిప్పుగొప్పకన్నులుం దప్పు లేనియొప్పు
లుం గలిగి గుప్పుగుప్పున నిలువ మెప్పులు
గొనుచు, నక్కడివలెఁ జిక్కుపడననునిక్కునం
దల యూఁచుచు, గుజ్జులేమావిజొంపంబులం

బింపిళ్ళుగూయు చిలుకగుంపుల పెంగూఁతలన్
జెంగావుల సింగారించినబంగారవుంగురుంజుల
కౌమరుప్రాయంపు సిబ్బెంపుగబ్బిగుబ్బల బిబ్బో
కవతులు తళతళలు కులుకు జిలుగుఁబయ్యెద
లం బొఁగరుఁజనుగవ లుబుక బిగియించి యిం
చుకొ జాఱిన యరవిరివిరవాజివిరులసరుల
మరలఁ గ్రుమ్ముడులం దుఱుముకొని మిసిమివిస
రుపసిండిగాజుల నెగంద్రోచుకొని కమ్మి చిమ్మ
నఁ గ్రోవులం జిమ్ముక మ్మనిపన్నీటిజాలును బిసబిస
విసరి యొసఁగుగుబగుబవచ్చునగరుధూపధూ
మంబులన్ బటికంపుఁబుటికల నించి చల్లు తెల్ల
నిమల్లెమొల్లవిరులందా నవింపునభిషేకజలం
బులుంగట్టినపట్టంబును వేయువింజామరంబులు
గాఁగైకొని నగుచు, మెల్లమెల్లన నునంగు
మొగసాలఁ గడచి మరకతమాణిక్యచాకచక్య
సహవాసనహకారదళపల్లవతోరణరంభాస్తం
భవిజృంభమాణ వినోదకాంచనసింహాసనం
బగురత్నసింహాసనంబునం గొలువై కూర్చుం
డికొంతవడికిం గొలువు డిగి మజ్జనభోజనంబు

లంగీకరించి మంచి జీవదంతంపుఁగీలుబొమ్మ చెక్కడపు జిగిబిగి పగడంపుఁగంబంపుఁ జాదు బోదియలనీడల వైడూర్యంపు మేలిదూలపు సోగపుష్యరాగ దంతెల సూటికిటికిటపచ్చరా రావిరేకపసిండితాళుల నిలువుటద్దంపుఁగెం పుగూండ్ల రంజిల్లుచుట్టుబవంతి ముత్తెంపు జల్లులంబికట్టిల్లుపడకయిల్లుఁజేరిహంసతూలి కాతల్పంబునం బవ్వళించి మాళవితోఁ దాను దపంబు సేయుట మొదలుగా వరం బొసం గుట తుదగా నంతయుం దెలుపుచు మదన కేళీవినోదంబులం బ్రొద్దులు గడపుచుండ నంత సావిత్రీవరప్రభావంబున నమూర్యాధగర్భ యగు నభ్భామినీమణిం గనుంగొని మనంబు నం బొంగుచు నారాజపుంగవుండు.

సీ. ముట్టరా దని లక్కముద్ర లుంచినరీతి
నాతి, నీచన్నులు నల్లనయ్యె
గోరంట కుండఁ గంబూర గుప్పినపోల్కిఁ
గలికి, నీచెక్కులు వెలకఁబాఱె

బిడికి లించక యుండఁ బెంపు చేసినదారి
నారి, నీతేఁగాను మీాటి బలిసె
నొక్కింత వేగింప నొల్లనిచందానఁ
జాన, నీకును నిద్ర చాలఁ బొడమె
నొక్కట రతికూజితంబుల నుగ్గడింప
నోప ననులీల బాల, నిట్టూర్పు లొదవె
నీకు నలకేళిపైఁ బాళిలేకయున్న
నతివ, ముచ్చట గా మాట లాడరాదె.

క. అన విని పతిచతురోక్తుల
కును వనితామణియు నగుచుఁ గూరిమివలనన్
బెనఁగొను తమిచేఁ బైఁ బడె
ననవిలుతుఁడు మొగలిపెట్టునం బైఁద్రోయన్

సీ. మల్లాడి ప్రాల్మాలి చల్లనియల్లికా
డలిఁ బోలుకేలు మూఁపులకుఁ దాఁచు
కసి దీర మన సారఁ గౌఁగి లబ్బక యున్నఁ
జెలువునిపై బోరగిలుచు వ్రాలు
నరుచి దీఱంగ వాతెఱ యాని యాూ రార
చవు లంచు పెడ పెడ చప్పరించు

మణితముల్ సెవి నించు మంటి తావులు గ్రమ్మ
  నుస్సురు మనుచు నిట్టూర్పు లూర్చు
నోడఁబడిక లిచ్చుఁ దడఁబడి మడుపు లిచ్చు
ముద్దులకుఁ జొచ్చు సుద్దులఁ బ్రొద్దు పుచ్చు
రతికిఁ జొరఁజూచు నోపక పతిని జూచు
నా త్మగర్భావరోధ మై యావధూటి.

చ. కలసి రమింప లేనిమతి
  కక్కుటితిం బెనఁగొంచు నీగతిక్
మొలఁతుక కొన్ని ప్రొద్దులు క్ర
  మింపఁగ నంతట నంత నంత ప్రొ
ద్దుల నెల లైన మాళవికిఁ
  దోయజగర్భునిదేవిసత్కృపం
గలిగెఁ గుమారికామణి యొ
  కానొకమంచిదినంబునం దొగిన్.

ఉ. పుత్రిక గల్గె నంచుఁ బువు
  బోఁడులు దెల్పఁగ మద్రరాజు లో
కత్రయ మేలినట్లు కుతు
  కంబునఁ గోరినవస్తుకోటి స

ర్వత్ర యొసంగి దేవికృప
వల్ల జనించుట నామె పేరె సా
విత్రి యటంచుఁ బేరిడి భు
విన్ బెరుఁగన్ బెను పొందె బాలయున్.

ఉ. బోటులతోడఁ దోయములు
బొమ్మలపెండ్లియుఁ బుట్టచెండ్లుఁ గో
లాటము* నమనము లరు
గాటలు గుజ్జనగూండ్లుఁ దాటిచె
ట్లాటలు నిద్దఊాండ్లమగ
నాటలు వెన్నెలగుప్ప డాఁగిమూఁ
తాటలు నాది గాఁ గలుగు
నాటల నాడుచు నుండె వేడుకన్.

క. ముద్దించి తల్లిదండ్రులు
విద్దెలు నేర్పింప సకలవిద్యలు వచ్చెన్
ముద్దియకుఁ బచ్చవిలుకాఁ
డద్దిర యన మెచ్చు వచ్చె యౌవనమంతన్.

సీ. పున్నమనాఁటి సంపూర్ణచంద్రునిరీతి
కళలు దేరఁగ సాగెఁ గలికి మోము

---

* చెమ్మచెక్క.

మెఱుఁగువెట్టినమించుమించుటద్దముమాడ్కి
నీడ వాఱఁగ సాగె నెలఁతచెక్కు
చికిలి సేసిన మారుచేలకోరులపోల్కిఁ
జాయ లూరఁగ సాగె సకియచూపు
పటిక నార్చిన గొప్ప పసిఁడికుండలభాతి
వన్నె మీఱఁగ సాగె వనితచన్ను
లారు పొడచూపె నడ మందమయ్యెఁగురులు
కొప్పునకుఁ గూడెఁ గటిసీమ కుదురుకొనియె
నడుము కృశ మాటదక్క నప్పడఁతి నిండు
ప్రాయమున సకలాంగసంపదలు గాంచె.

క. ఏణాక్షి తండ్రి పనుపునఁ
బ్రాణసఖులతోడఁ గూడి పర్వతుచేతన్
వీణానాదము నేర్చి ప్ర
వీణ యనం బొగడు గాంచి వేడుకనుండెన్.

ద్వితీయాశ్వాసము.

అవధరింపుము పాండవేయాగ్రజునకు
ఋషివరుండు మార్కండేయుఁ డిట్టు లనియె
నటులు సావిత్రి సకలవిద్యలు గ్రహించి
తగినకాంతుని వరియింపఁ దలఁచు చుండ.

క. ఒకనాఁ డనుఁగుంజెలు లా
ముకురాననతోడ నందముగను వసంతం
బొకటఁ దగఁ గేలికావని
నకలంకం బగుచు నీమయావసముక్రియన్.

మ. పొలు పొందంజనుగుత్తులం దనరునా
పృన్ ప్రోవి నందంద తే
నెలు చిందన్ గలకంఠరావముల నెం
తే వింతగాఁ బర్వ నిం
పొలయన్ నెమ్మి నటింప నైన నోకటే
యుక్తంబు గా దింతకున్
ఫల మై యుండదె బోటి యాయినకర
స్పర్శంబు తాఁ గల్గినన్.

చ. అనుచు ననంగ నంగనల
    యాచతురోక్తుల కెందు లేని సి
  గ్గున మఱుమాట లేక చెలి
    కొండొక సేపున కమ్మలార, గ్ర
  క్కునఁ జని పూలుఁ గోసుకొని
    కూడి కొలంకుల జల్లు లాడి యా
  వనిఁ గలవింతఁ జూచి మఱి
    వత్తుము వచ్చెదరే యటం చొగిన్.

మ. తళుకుంబావలుఁ బ్రొక్కి యొక్కసఖికై
    దండన్ జెలుల్ గూడ వే
  డ్కలతో నేఁగె లవంగలుంగబదరీ
    ఖర్జూరజంబీరవం
  జులమందారరసాలసాలకదళీ
    చూతక్షమాజాతభా
  గలిసంగీతభరాభిరామ మగున
    య్యారామమున్ జూచుచున్.

క. బోటులుఁ దానును బువ్వుల
  తోఁటననలఁ జిదుము ముదముతో నేమేమో

పాటలు పాడుచుఁ బూవులు
గోటన్ మీటుచునుదూట్టిగోయుచుమఱియున్.

సీ. ఏలయేలతమాల బాలరసాలసా
లముకొమ్మ కొమ్మ ఫలమ్ము లమ్ము
మేలు మేలును మేలు మేలుసునాసనా
సిరి నంటె నంటకు సారె సారె
చాలుఁ జాలును నేల నేలఁగ నల్ల న
ల్లది దాని దీనిని నమ్మ నమ్మ
గోల గోలతనాల చాల నాలమునబ
న్నము రాఁగ రాఁగదే నవ్వ నవ్వ
చెలువ చెలువయ్యో బల్ పల్కు చిలుక చిలుక
వెలఁది వెలఁది నీకేఁగేల నలరునలరు
నెలఁత నెలతమ్ములే లేయొరులవిరు లవి
చెలియ చెలి యయ్యోనే నెమ్మితలముతలము.

మ. అని నానాగతిఁ బల్కుచున్ విరుల నం
దం దంది నే ముంకుముం
దని రాగిల్లుచుఁ గేల గిల్లుచును బా
గాఁతీగ లుయ్యాలచె ల్వానఁ దా

రూఁగుచు డాఁగుచుఁ బొదలఁ బు
వ్వుం దేనియల్ గ్రోలుచున్
దనియం దేలుచు సోలుచుఁ నగుచుఁ గాం
తల్ కాంతలై వింతఁగన్.

మ. నును పుష్పాళ్లొడలన్ దుమార మెగయన్
ముంగేల కంఠంబులన్
ననదండల్ మెఱయన్ గొలంకుదరిచెం
తన్ రంతులన్ జేరి రాఁ
గనువిల్కాఁ డనుపీరునిం గొలిచి వే
డ్కన్ సాహునే బాహునే
యనుచున్ బూవుల బూదిపూఁత తగ నీ
రాడంగఁ బోవున్ వగన్.

చ. లలితసరోజరాజిని దొ
లంకుకొలంకుకెలంకులందు సొ
మ్ములు సడలించి పావడలు
ముద్దుగఁ దాల్చి లతాంగు లొండొరుల్
పిలుచుచు నీరు సొచ్చిరి త
మిం దమమోములు చన్నులున్ భుజం

బులుఁ గను లల్లతామరస
మూలముమాదిరి చూడనుం బలెఁ.

యమక రగడ.

కంటిలోను బడఁగా జల మూనకు
గంటిలోను బడఁగాఁ జల మూనకు
విరటు వేయక దానికి వెంట న
వ్వెంట వేయక దానికి
నీఁతనీళ్ళు చొరనీవె బాల
యీఁత నీళ్ళు చొరనీవె బాల
కలికితామరల గైకొనకొల్లవు
కలికి తామరలఁ గైకొన కొల్లవు
నిలు వింతె లేనెర మ్మనరా
నిలు వింతె లేనె రమ్మన రా
సరి తా విచ్చెను జల్లఁగ నాయమ
సరి తా విచ్చెను జల్లఁగ నాయమ
వడి గలపద్దిని వాకిని ముంచితి
దా..............................
....
ముద్దియ వేలను ముం దగు నాతో

ఏ విడనాడకు పోకలు వలదే
తావుల నీ రటు తనరఁగ డాయన్.

చ. అని విరిబోఁడు లొండొరుల
నాడినమాటలె మళ్ళ నాడుకొం
చును జలకేళి చాలు నను
చున్ గనుదమ్ములఁ గెంపు చేఱ నో
య్యనఁ జనుదోయిపై కరము
లానుక వెల్వడి చల్వపావడల్
మినుకుదుకూలముల్ తళుకు
మేలిమిసొమ్ములు దాల్చు చుండఁగన్.

గీ. చెంత నొకగుజ్జులేమావిచిగురుఁగొమ్మ
నొక్కరాచిల్క ముక్కున నొక్కజవస
రంబు కఱచుక యుండ నారాకుమారి
కని పడంతుల నిలుఁడని కదియఁ జేరి.

ఉ. పట్టఁగఁ బోవుచో నవలి
పార్శ్వమునన్ బులిదిండు దిండుగాఁ
జుట్టినకెంజడల్ సలిల
శోభికమండలు మొగపట్టిచే

దిట్టపుఁబీన బూదిమెయి
తెల్లనికుంచెయుఁ గక్షపాల కు
ర్రట్టపుపావలుం గలుగు
మౌనిశిఖామణిఁ జూచి నవ్వుచున్.

క. ఇతనిది కావలె జపసర
మితఁ డెవ్వఁడొ దొడ్డతపసి యితఁ డీపీఠన్
జతురుఁడు గావలెఁ గల్పన
జతచూతుమటంచుఁ జిలుకఁ జయ్యనఁ గొంచున్

చ. తనుఁ గని మాది మాది యని
తాపసవర్యునిదండఁ జేరి కాం
త నిలిచి దండ మీజపము
దండవు మీఁది గదండి (డ) కొండు కొం
డనఁ గొని నీకు మెచ్చు గల
దండజయానరో, యేమరించి దీ
నినిఁ గొని వచ్చె నీచిలుక
నేరెడుపం డ్లనియేమొ భ్రాంతిగన్

మ. అతిమోదంబు ఘటిల్లె మామదికి న్ని
షావాప్తి నీ కొను గా

వుత మంచుగా వచియించి వీణ దెస నీ
వుగ సారె చూచేవు నే
ర్చితివో యించుక దీనిపోఁడిమియుఁ జూ
చే యంద మాచంద మా
నతివా, కాక యొకింత కన్నుగుఱు తే
మైనన్ మదిం దోఁచెనో.

గీ. అని మునీంద్రుండు పలుక నయ్యాబల మ్రొక్కి
దేవ, మా నేరుపుల కేమి దీని మును పె
పర్వతునిచేత నుండఁగాఁ బలుకు మెచ్చి
ప్రీతి నే వేఁడ నారదుచేతి దనియె.

క. అనినఁ దనచేతివీణియ
నానరఁగ నీచేత నేటి కుంచెను బుడమిన్
బనివడి యతఁడు మెలంగఁగఁ
బని యే మన నన్నుఁ జూచి పర్వతుఁడనియెన్.

శా. నా కన్నా నారదమానికిన్ మిగులఁ బ్రా
ణస్నేహ మాసాల్వధా
త్రీకాంతాత్మజుఁ డాకుమారకుని ద
ర్శింపంగ వారేఁగ నం

దారిఁ నేను నుబోయి మే మెదురు వీ
ణల్ పూని వాయించుచో
నేకీభావముచేత మారువడిపో
యెఁ వీణ లానాఁడనేఁ.

ఉ. కావున నాఁటివీణవలెఁ
గానఁబడెన్ మునినాథ చూడు మీ
భావము నారదుం డనుచుఁ
బాటెడుబుద్ధి కనంగ నంగనా,
నీ వనుమాట లన్నియును
నిక్కము చొక్కపునీదువాక్యముం
గ్రోవ గణింప నశ్వపతి
కూఁతురునుంబలెఁ దోఁచె మామదిన్.

క. ఎన్నం దుల లేదని నీ
కన్నందులకున్ మనోహరాకార మహా
విన్నందులకున్ గన్నులఁ
గన్నందులకున్ మనంబు కడుముద మందెన్.

ఉ. వింతగ సత్యవంతుఁడల
వీణకు బ్రహ్మయటంచు నెంతుమీ

వింతకు మించి నేర్చితివి
తేమి సరస్వతివే తలంపునం
గొంత వినంగఁ జేయవలెఁ
గోమలి నీవగ నంచుఁ బల్కి యా
చెంతను గూరుచుండి తన
చేతివిపంచి యొసంగ వేడుకన్.

మ. తమి కేలం గొని మున్నునుద్గ్రాహమువిరాఁ
దన్ స్థాయి సంచారముల్
గ్రమ మొప్పన్ స్ఫురితంబు కంపితము డాల్
గ్రామంబులున్ మూర్ఛ లం
దముగా నౌడవషాడవంబులు తగన్
రాగాదిగీతప్రబం
ధము లింపొందఁగ గాత్రమందొదుగ నం
తన్ వీణ వాయించినన్.

ఉ. మేలు లతాంగి, చాలు నిను
మెచ్చఁగ వచ్చును సత్యవంతుఁ డీ
మేళము గూర్చి పర్వతుని
మేలిమి చూడఁగఁ జూపఁ బంపె మున్

వేళ లెతెంగి తీ వవ్వర
నీమది వానిమనంబు నొక్క_ పై
పోలిక యూన్నపాలునకుఁ
బొల్పుగ నీవగ్గ తెల్పఁగావలెన్.

క. ఒకప లైక్కనను మే మత
నికి నాతఁడు మాకు డాఁచ నేర మబల, మే
మొకగురువుల మనియును వాఁ
డొకశిష్యుఁడనియుఁను లేకయుందుము చెలిమిన్.

మ. అదిగో పర్వతుచేత నిన్ను వినినాఁ
డానాఁడు నాఁడాదిగా
నిదియే లోకముగాని వేఱొకటి లే
దేకాంత మైనప్పుడో
ముదితా, వానివిరాళిఁ జూడఁ దగ దే
షో భ్రాంతునిం బోలె మా
మదికిం దోఁచును నిల్పుచో నిలఁడు వే
మా రున్ను రంచుక్ నగుక్.

సీ. చదరంగమున కెత్తు నవరించు కైవడిఁ
దల వంచి వెతఁ గుందుఁ దెలియకుండఁ

గవిత లాలోచించుగతి మిన్ను దెస(జూచి
యేమేమొ తలపోయు నెఱుగకుండ(
గలువపువ్వులబంతి చలువ(గైకొనురీతి(
గన్నీరు పో నొత్తు(గానకుండ
వడి కేలి తమ్మిపువ్వాడి నూ(దినటు వంత
తో నుస్సు రంచను(దో(చకుండ
నెంత మది చింత పొడమిన నించు కైన(
దోడిచెలికాండ్రకును దెల్ప(బోడు నృపతి
యతనితాపంబు లోలోనె యడ(గి యుండు(
గాలకూటంబు మ్రింగినశూలిలీల.

క. తను మిగిలినరూపరి యని
మనసిజు(డిటు సేయ కున్న మాత్సర్యముచే
వనితా, చక్కందన మ
న్నను దగునది గాక మిగిలినం దగ వగునే.

క. అత(డింతకు మతి నెంతటి
వెత(జెందునొ తెలియరాదు వే చనిమొన(బ
ర్వతుతో మే మడిగితి మను
మతివా, నీకడకు వచ్చినప్పుడు నియతిన్.

గీ. కొమ్మ, నీభావ మే మని కొన్ని మాట
లాడ నేరక పోయినవాఁడఁ గాను
నెలఁత, నినుఁ జూచినప్పుడ తెలిసె నాతఁ
డింత కే మౌనో యది గదా యెల్లపనులు.

మ. అనినం గామిని నెమ్మదిం బొగిలి య
య్యా, యంతగా మీనృపా
లునకుం గల్గినఁ జాలు మీరు మది నా
లోచించినం గాకపో
వునె ముఖ్ బర్వతుచేత విన్నపుడె దే
వుండొక్కఁడే సాక్షిగా
దనయాధీనము సేసితిం దనువు మీఁ
దఖ్ మీఁద చిత్తం బిఁకన్.

చ. అతనికి నాకు సంఘటన
లౌనటు సేయుభరంబు మీఁది మీ
రతులగతిన్ జనన్ వలయు
నానృపుఁ డింతక యెంతచింతలన్
వెతఁ బడుచున్నవాఁడొ పద
వే యని యమ్మని వీడుకొల్పి యా

సతి తన కింత నంత పొద
చాటునఁ బొంచినబోంట్లఁ జేరినఁ.

ఉ. ఒక్కమిటారి కేలిఁ గాను
చున్నపడంతుల రాత దల్చి యో
యక్కరో యెవ్వఁడే తపసి
యాతఁడు మాట ల దేమి యాడితే
గుక్కకు మింక పెండ్లిపలు
కుల్ వలె నుండెనో నేడొ రేపొ మా
యక్కవు గావె తెల్పు మన
నా నది యైనఁ గదా ముదంబునఁ.

గీ. అంతమాటల పల్కెద వంబుజాక్షి,
యెంత వాఁడైన నిన్ను విన్నంతతోన
కంతునకోలమొనపాలు గాక యున్నె
యంతయును వింటి మాపొదపొంత నుండి.

క. పర్వతునిచేత గా దిది
నిర్వాహకుఁ డితఁడు మంచినేర్పరి దోరికెఁ
బర్వేందువదన, మాటల
పూర్వోత్తర మెఱుఁగ పలుకుపోడిమి దెలిసెఁ.

మ. అన సావిత్రి పడంతులం గనుచు నా
నా నంతవాఁ డైన నే
మనుమాన మ్మొక టీత డయ్యెడలఁ గ
య్యాల్ సేయునే కాని యీ
పనికిం బూనఁడు దైవయత్నమున నా
భాగ్యంబునం బూనెనో
య్యన మాటాడక మున్నె యాన్నృపతి యే
మౌనో మనోజవ్యథన్.

గీ. చెలువుఁ డటులుండ నా కింటితలఁ పిఁ కేల
ప్రొద్దు గ్రుంకెడు నిండ్లకుఁ బొండు మీఁద
నమ్మతో మాత్రమును దెల్పుఁ డమ్మలార,
అయ్యతో నాడఁ బోకుఁ డావంతయైన.

సీ. చెలులార, మీ రేల చిలుకలఁ దోలఁగా
పలుకుగా నవియును బలుకుఁ గాక
సతులార, మీ రేల చలిగాలి నేఁచగాఁ
గసరుగా నవియును విసరుఁ గాక
సఖులార, మీ రేల పికములఁ గదమఁగా
బెదరుగా నవియును వదరుఁ గాక

కోమలార, మీ రేల భ్రమరాళిఁ దఱుముఁగా
వేఁగుగా నవియును మూఁగుఁ గాక
నామనోహరుఁడౌ ప్రాణనాథుఁ డచటఁ
జింతవంతలఁ బొరలుట చెవుల వినియు
బ్రాణములు నిల్పునావంటి పడఁతి యెడల
నవియు నిటు సేయ కుందునే యమ్మలార !

మ. ననలుం గందము గప్పురం బొడలి మం
టం బెట్టుచో నంటి మి
మ్మును నన్నంటకుఁ డమ్మ యమ్మరుని య
మ్ముల్ గ్రమ్ముచో మిమ్ముఁ దాఁ
కునో యేమో కడ కేఁగుఁ డమ్మ మదిలోఁ
గూర్చున్న నాకాంతు నో.
య్యనఁ గాపాడును పాయకుం దెలుపుఁడ
మ్మా, నాకు మేల్ గోరినన్!

మ. అనుచుం గన్నులు దేలవైచుఁ జెలులా
రా యిం కిటం బుద్ధి యే
మనుఁగాంతుం డెటు లున్నవాఁడో కదరే
యంచున్ వచించున్ నిజం

బునకుఁ నారదుఁ డేఁగునే యను నదే
మో మీరు పోలేరు గా
యను నల్వొంకలఁ జూచు లేచుఁ బొరలుఁ
హా దైవమా యం చనుఁ.

క. ఈలీల గోల మరువిరి
కోలలపాలై విరాళిఁ గొని యటు లుండన్
బాల యొకతె వలికెను ద
త్కాలోచితవృత్తిఁ బ్రొద్దుగడపుటకుఁ దగన్.

మ. వనజాక్షీ, కనుఁగొంటివే నయనప
ర్వంబౌచు నస్తాచలం
బున నొప్పెన్ రవిబింబ మొజ్జిజిగిచేఁ
బొల్పొంది నీకాంతుఁ డ
ల్లన మాణిక్యవిభూషణంబు లెదఁ గ్రా
లన్ రేపు నూరేఁగుబా
గునఁ జెన్నారెడు పెండ్లిపీఁటపయి దాఁ
గూర్చుండుతీరుం బలెన్.

క. వనితా, సంధ్యారాగము
తనరెను మీరొకరి కొకరు తమిఁ జూడక ము

న్నసువుగఁ గల్యాణపుజగ
తిని బట్టెడుచంద్రకావి తెరయుంబోలెన్.

గీ. చూచితే ముందు వెన్కయుఁ దోఁచకొకటి
కటికిచీఁకటు లెల్లెడఁ గ్రమ్ముకొనియె
నువిద పతిమ్రోల నీవు గూర్చున్న వేళ.
నిన్ను నునుసిగ్గు పై ముంచుకొన్న రీతి.

క. నల్ల నగుమింట నెగడెడు
తెల్లనితారకలు చూడు తిలకించెను నీ
వల్లభుఁడు నీదుతల పైఁ
జల్లినతలఁబ్రాలరీతి జలజాతముఖీ.

ఉ. కాంతరొ చూడు తూరుపునఁ
గానఁబడెం దొలి గట్టు మీఁదఁ దా
వింతయు చంద్రమండలము
వెల్లనికాంతి వివాహ మైనచోఁ
జెంతను నీవు నీపతిభు
జింపఁగ ముక్కలిపీఁటఁ బువ్వపుం
బంతికి వెండిపళ్ళె మిదు
బాగు గనంబడెఁ జూడఁ జూడగన్.

గీ. అనిన నొక్కింత నవ్వి యోయంబుజాక్షి
వంతఁ బడువారి నవ్వింప వచ్చె దీవు
బయలు పందిరి వెట్టెదు ప్రౌఢ వాదు
వెన్నియుపమలు కల్పించి తింతలోన.

శా. తల్లీ, యింతటిభాగ్యముం గలిగినం
దాఁ జాలుఁబో చంద్రునిం
బల్లెం బంచన నేర నే మనసులోఁ
బాల్ త్రాగఁగాఁ గోరుచో
జిల్లేడాకుల దొప్ప గావలయునే
చింతింపఁగాఁ జంద్రికల్
వెల్లంబాఱు నభంబు వెండిజిగి ప
ల్లెం బన్నఁ గారాదొకో.

మ. అతివా, యెక్కుడిమాట మాటల పరా
కై యుంటిఁ జంద్రుండు గాఁ
డతఁ డానల్పు కళంకు గాదు మనసుం
డగ్ సాహెబూపం ప నగ్
వెతలం బెట్టఁగ నిల్వకోక లటు లెం
తేఁ బాల్చి చూడంగ ను

ద్ధతుఁ డౌ నల్లనిమోముతోడ బిసిరా
తోనీతఁ డళ్కు_వ్యోడిఁక.

చ. అని కనుదోయి హస్తముల
నాని వడంకుచు నున్నకన్నె న
క్కనఁ గదియించి యేల భ్రమ్మఁ
గుందెద వమ్మరో నారదుండు ముూ
పునఁ దనవీణ మోచుకొని
పొందుగ నీపతిమేలివార్త నీ
కును వినిపింప వచ్చె నది
గో తిలకింపు మనఁక ముదంబునఁక.

క. కను విచ్చి చూచి కా దని
కనుఁగొనలఁక నీరు జాఱఁగా నున్నను రటం
చును ననవిలుతునిములుకులు
వెనుదగిలె నటంచుఁగురులవిరులఁక విడుచుఁక

సీ. మరునితూపులఁ గంది మగువ నివ్వెఱగంది
పరువుతో వెన్నెలబయిటికేఁగు
వెన్నెల మైసోఁక వెలఁది నిల్వఁగ లేక
నెఱిగుంపులేమావి నీడ నిలుచుఁ

జిగురు మావిని జిల్కఁ జెలఁగి పల్కులు గుల్క
విరిబోఁడి సురపొన్న సరస కరుగు
సురపొన్న విరిచాయఁ జొక్కి తేఁటులు మ్రోయఁ
గలికి బంగరుతమ్మికొలనుడాయు
కలఁగు మదిఁ దారు నాల్గువంకలకుఁ బాఱుఁ
జలువలను గోరు గపురంపుసరవిఁ జేరు
విరులపొదఁదూఱుఁ జెలిఁజీఱు మరునిదూఱుఁ
దత్తఱము మీఱుఁ దొలుతటితప్పలేఱు.

క. ఇటులు పరితాప మందుచు
నటు నిటు వెతఁ గుందుచుండ నాప్రాణసఖుల్
కటకటఁబడి పడఁతుక నో
ముటకై శైత్యోపచారములు సేయునెడన్.

గీ. ఇంతి యొక్కతె సావిత్రి నెదను జేర్చి
కూర్మి నొకకొన్ని మాటలఁ గుస్తరించి
కొమ్మ యిందున్న దనుచాయఁగో యటంచుఁ
బలుకుకోయిలకడ చూచి పలికె నలుక.

క. తలఁపఁగ నినుఁ గని పెంచిన
బలఁగము సహితంబు చెట్లఁ బరపిరి పికమా

యిల యెంతపేరు వట్టిరి
కలకంఠ మటంచు నిన్నుఁ గాకులుపొడువన్.

క. అనుచునలిమింటి పైఁ బడు
ననువునఁ బొడచూపునాప్నృగాంకునివంకన్
గనుఁగొని మనమునఁ బెనఁగొను
కినుకను బేరుకొనుచుఁ బలికెను జెలి యంతన్

చ. చదివెడువారి కెల్లఁ దలఁ
చం దలవంపులు జేసినాపు దు
ర్మదమునఁ బిన్ననాఁటిమహి
మల్ దలపోసిన సిగ్గు గాదె యా
మొదలిటిప్రాఁతబంకు పయి
మోపుక యే ద్విజరాజ నంచుఁ ద్రు
ళ్ళెద విలమీఁద నీకు గతి
లేదు నిశాచర బాస చేసెదన్.

క. ఆహారునిఁ గన్నుఁ గానక
యాహా, తలద్రొక్కినా వటందురు చంద్రా,
సాహస మటరా దేవ
ద్రోహము నేఁజెల్ల! పచ్చితురకవు గదరా!

గీ. అనుచుఁ బైఁ వచ్చుతెమ్మెర కనియె బోటి
యవుర, నీ వింత సోఁకినయంతలోన
నోడలెఱుంగక వడఁకుచు నున్న దబల
గాలి యనుమాట యిది నీకుఁ గల్ల గాదు.

క. అని యింతకు మూలము క్రొ
న్ననవింటివజీరుఁ డనుచు నలుదెసఁ గనుచున్
నునువిరుల రాల్చుతరువులఁ
గనిశరముల నేయుమరునిఁగాఁ గని పలికెన్.

మ. శివుఁ డేమో నిను భూతి చేసె ననఁగాఁ
జె న్నొందితద్వాక్యరీ
తి విచారింపక నమ్మి యుంటిమి "విభూ
తిర్ఖ్యాతిరైశ్వర్య" మం
చువినంగాఁ దెలిసెన్ నిఘంటుఁ గనినన్
జూతంబుతో నింద్రజి
త్తు వగన్ మబ్బున డాఁగి యేతురె జగ
ద్ద్రోహంబుగా మన్మథా!

క. అలశివునికంటిమంటలఁ
బోలు పెల్లన్ మంటఁ గలసిపోతివి తిరుగం

దలపోసి మాచినాయఁడు
గలఁడే మాపాపఫలము గా కిది మదనా!

మ. అని దూషించుపడంతులం గనుచుఁ గ
న్యారత్న మోయక్క, ప
క్కన నీయన్నల నేల దిట్టెదవు భా
గ్యం బింతగా నోచితే
యని నన్ దిట్టుము కాక నాదుపతి న
న్నాసక్తి మన్నించుచో
ననుఁ గా దందురె వీర లెట్లగునొ ముద్
బ్రహ్మానుకూలం బొగిన్.

క. నా విని యూవనితామణి
నీ వింతగ మదిని దెలియ నేర్చుట చాలున్
నీవిభునిచెంత నుండియు
నావేలుపుఁదపసి రేపె యరుదెంచు జుమీ.

చ. సకియరొ చూడు మాచరమ
శైలమునన్ నెల గ్రుంక నీడఁ జా
డకరుఁడు తూర్పుకొండను గ
నంబడెఁ గాలము పేరిమైంద్రజా

లిశుఁ డొక చిప్పలోపల తె
 లిం గలబంతి నడంచి యొక్కచి
ప్పకుఁ బయిఁ జూపెనో యెఱుపు
 బంతి యనం జెలు వొందె వింతగన్.

ఉ. ఇంతకు నారదుండు మన
 యింటికి వచ్చునో యేమొ నీమదిన్
వంతలు దీరుమంచి శకు
 నంబులు గానఁబడెన్ బడంతి యిం
దింతవడిన్ జరించఁ దగ
 దింటికిఁ బోదము ర మ్మటంచునన్
గొంతటి యుక్తి యా ననుచుఁ
 గొమ్మలు సమ్మతిచేసి పిల్వఁగన్.

క. సావిత్రి తనదునగరికి
నావెల్లఁదులతోడ మగుడి యచ్చట నెంతేఁ
దా వగఁ గుందుచు నారదుఁ
డీవేళకు రాఁ డటంచు నెంచుచు నుండెన్.

గీ. అనిన మునినాథునకు ధర్మతనయుఁ డనియె
మానికులచంద్ర, నారదమౌని యిపుడు

తెలుగు విశ్వవిద్యాలయం

వడిగ నలసత్యవంతునికడకు నేఁగె
నని వచించితి రవి యెల్ల నానతిండు.

సీ. నావుడు విను మంత నారదుండా వేళ
మరునితూపుల శయ్యఁబొరలుచున్న
సత్యవంతుని మ్రోల సంతసంబున నిల్వ
నతఁడు కన్విచ్చి సాష్టాంగ మనుచు
మెల్లనె వచియించి మీరు వోయినకార్య
మే మని వేఁడ మౌనీంద్రుఁ డనియె
మంచిది గాక నీ వంచినపని గాక
పోవునే యన్న భూభుజుఁడు నగుచు
సఖులఁ గడకంటఁ గని వారు సైఁగ తెలిసి
యవలఁ జని నిల్వ మఱియేమి యుచటిమాట
లరివ యేమనె మీర లే మంటిరపుడు
తెలుపుఁడనిపల్కె నమ్మౌనితిలకుఁడనియె.

చ. నృపతికుమార, మద్రపతి
యింటికి నేఁజనలేదు పూజకా
యుపవనమందు నానపడి
యొంటిగఁ బూవులు గోయుచుండ నా

జపసర మొక్కచిల్క గొని
సైగగాఁ జూడఁగ నేను బోవుచో
నపు డొకవింత గంటి పొద
యాకడ నే కడఁ జూడ నెన్నఁడున్.

క. మెఱుఁగో ఘురువిరిశరముల
మెఱుగో తెలియంగ రాదు మేనితళతళల్
గరగరిక నిన్ను నైనం
గరిగఁజేగాఁ జేయుఁ నేమి గణుతింపఁ జెలీ.

గీ. చిలుక చేఁ గొన్న జపసరం బలికి మాకు
నొసఁగుటకు వచ్చె మెల్లన బిసరుహాక్షి
యపుడు మత్తేభమని తోఁచె నంత దెలిసె
నెదిరి రజతశుక్తిన్యాయ మిదియటంచు.

గీ. అపుడు మాకు సమస్కారమనియె నతివ
యామృదూక్తికి మెచ్చి ముత్యములు నోట
నించవలె నంచు మది నెంచ నృపకుమార,
తరుణి పలుచాలయత్నకృతంబు లయ్యె.

గీ. ఇంతిముని ప్రేళ్ళ జపసర మీయఁ రాఁగ
గోళ్ల నలవేళ్ళ యిది యొక్కకొమరుగొలిపె

కొమ్మయటు ద్రిప్ప ముత్యముల్ కూర్చినటులు
చెలియయిటు ద్రిప్పఁ బగడముల్ చేర్చినటులు.

గీ. మునుపు నీవీణ చూచినానని వచించు
చో నొఅపు గాఁగ నేలు కేలినుం...
తోఁచె మామది గుబ్బలతోరమున్నఁ
గాను విఱుగక యుండచేఁ గాచెననుచు.

గీ. వనిత నాశిక నువ్వుఁ బు వ్వనుచునుండి
వెనుక సంపంగి యని తోఁచె వీణె మీటు
తఱిని దటిలేచి నెమ్మోముఁదమ్మి తేనె
నలకలను తేంట్లు గొనకుండ నిలుపవలయు.

గీ. నీప్రసంగపుమాటలు నే వచింపఁ
బడఁతి కడకంట బోటులకడన్ను జూచె
నెపుడు శ్రీహరిసాక్షిగా నృపకుమార,
నిండె నీభాగ్యమను కొంటి నెమ్మనమున.

క. ఆసొగసు చూడ నేరక
రాసుతుఁడు స్వయంకృతాపరాధను నే నీ
వేసటయు విరహ మెన్నితిఁ
దా స్రుక్కెను నాతి ముడుఁగుఁదామరరీతిన్.

క. ...ను పంప నే నొక
పాదమేఱుఁగున నుండి కొంత పొంచితినిపు డా
మదవతివిరాళి నడిపిన
నెది నీవు కవిత్వమందు విఁక నే మందున్.

గీ. చెల్లులు ప్రౌఢ లౌటఁ జీటికి మాటికి
నబల...తు టదిగొ యిదిగొ
యనుచుఁ బలుకఁ గలికి యడియాసచేఁబ్రాణ
మొక్కరీతి నిలిపె నోకుమార!

ఉ. అంచు వచించినన్ నృపతి
హా యని కన్నుల నీరు నించి రె
ట్టించినవంతచేఁ గలఁగి
డెందముఁ జిందరవందు గాఁగ నొ
క్కించుక ధైర్య మూఁది నుతి
ఖుంచి విరించికుమార మీర లే
మం, చరుదెంచినారచట
నశ్వపతిన్ గని రాక యిట్యోడన్.

గీ. అవల వేయునబద్ధము లాడి నైన
నొక్క పెండ్లి చేసిన నది యుచిత మంద్రు

కాన నెటు లైన మద్రభూకాంతుతోడఁ
బొసఁగ మాటాడుఁ డని మునిఁ బోవఁ బనిచి.

సీ. చెలి పటంబున వ్రాసి చెలు వెగాదిగఁ జూచు
మదిరాక్షి...మనసు నిల్పు
రమణి నెన్నఁడు గూడి రమియింతునని యెంచు
హా, యిందుబింబాస్య, యని వచించు
నెలఁతను దలపోసి నిద్దుర వేగించు
మగువపైఁ దమిచేత మై కృశించు
రుచిరాంగిపై వింతరుచులను విరసించు
నువిదపై భ్రమ లజ్జ నవలఁద్రోయుఁ
గలికి తలఁచి మేనికాఁక చేఁ దపియించు
ముద్దియ మది నెంచి మూర్ఛపోవు
నానృపాలుఁ డిటు దశావస్థలను బొందు
చుండు నిచట నారదుండు నంత.

సీ. కొన్ని దినంబులకును మద్రపురమున
కరిగి యమ్యోడ నంతిపురములోనఁ
పగడపుఁజవికలోఁ బగ......డుచు
మాళవితో నున్నమద్రపతిని

గాంచి వారలనతుల్ గైకొని కూర్చుండి
    యవ్వాల ముసిముసినవ్వు దొలంకఁ
దనుఁ జూచుసావిత్రి దయఁ గనుంగొని రాజు
    వలని కైచూచి యోవసుమతీశ !
యెవ్వ రీకన్య నీకూఁతు రే మఱేమి
భాగ్యశాలివి యెన్నఁ డీపడుచు పెండ్లి?
తగినవరుఁ డున్నవాఁడొ పొంతినము లమరి
యున్నవే సత్యవంతుఁడా యన్న నగుచు.

మ. జననాథుం డనియెన్ మునీంద్రతిలకా
    సర్వజ్ఞ! దైవజ్ఞు లీ
రనుటల్ తప్పునె? సత్యవంతుని నె పెం
    డ్లాడం దలం పూనె ని
య్యనుఁగుంగూఁతు; రతండు మీకుఁ గడు నె
    య్యం బైనశిష్యుం డటం
చును విన్నా మిది మాకు భాగ్య మిటు నం
    చుం బల్కెఁ దా నిట్లనెన్.

ఉ. ఆతఁడు మాకు శిష్యుఁ డని
    యంటివి గా నిజ; మైన నేమి సం

గీతము మాత్రమే మహిని
  కిన్ మఱి నేర్పుట; లేకవిత్వమే
మాతనిచే గ్రహించితిమి
  యందమునఁ గాదె ప్రబంధయత్నముల్
సైతము సేయఁ గోరితిమి
  చాయకుఁ బోక స్వతంత్రరీతిగన్.

క. మక్కువను మొన్న నాతని
చక్కఁదనంబునకుఁ గాదె సరసపుఁబద్యం
బొక్కటి రచియించితిఁ గవు
లక్కట ఋషభపుఁగవిత లల్లన్ గిరుకన్.

ఉ. నీవగ గుల్కుపల్కులకు
  నీనునువీనులు జొక్కు నీదుతే
మోవిని నీదుకన్నుఁగవ
  ముద్దుగొనన్ దలపోయు నన్ను నోఁ
దా వినఁ జూడ నేర్చు వని
  తామణి చొక్కక ముద్దుగోర కే
పోవునె సంత్యవంత, యతి
  భోగజయాంత, నితాంతవైభవా.

గీ. అనిన నొకకొంద ఱిది విని యతిశయోక్తి
యనిరి నేను స్వభావోక్తి యనుచునల్లె
నిర్వహించితి నందు నానృపతి కొన్ని
పలుకు లపు డాడె నవి యొకపద్యమయ్యె.

గీ. అప్పుర, నాస్వామి కవిరాజ వపుమ వయ్యె,
బట్టబయట రసస్థితుల్ పరగఁజేసి
మెఱుఁగు గల్పించఁ గలఘనుల్ మీరె కారె
కాక యుండిన నారసఖ్యాతి గలదె.

గీ. అనుడు పద్యము విని మెచ్చి రచటి పెద్ద
లతనిఁ బొగడంగఁ దరమె బ్రహ్మాదులకును
వింత గా దిది వాని వరింతు ననుచుఁ
బ్రతినఁ బూనినయీకాంత భాగ్య మెంత.

క. ఇందులకుఁ గొదవ లే దొక
సందేహము గలదు రాజసంక్రందన, మే
మందుం డిటు రాఁగా నీ
సందున నొకజోలి గలిగెఁ జక్కఁగ వినుమా.

క. అది మఱి దేవరహాస్యం
బది యెవ్వరు వినఁగఁగూడ దంచటఁ గడగాఁ

బడ మనుము నీవు కూఁతురు
నిది వినుఁ డని మాని దెలిపె నేకాంతనుగన్.

సీ. జననాథ, సత్యవంతుని కడనుండి మే
మిటు వచ్చుచో దేవభటుఁ డొకండు
బ్రహ్మయు మఱి సరస్వతి వీణిద్దను వ్వాదు
గలిగి గొబ్బున నన్నుఁబిలువు మనిరి
రమ్మన్న నపుడు నే బ్రహ్మలోకము చేరి
యంతఃపురంబున కరుగుచుండఁ
గోణవాఁకిట నొక్క కొమ్మయు సావిత్రి
యనుగూడి గుసగుస మనఁగ నిలిచి
యమ్మ యిది యేమి యేకాంత మంటి నన్న
నన్న మీశిష్యుఁ డెచ్చట నున్నవాఁడు
వానిపురమున నుండియే వచ్చి తిపుడ
యతనిమాటలె కావె యేకాంత మ్మనియె.

ఉ. నావుడు దేవి బ్రహ్మతిరు
ణాళ్వరు వేంకటశైలనాథునిన్
సేవ యొనర్పఁ బోయితి వి
శేషము లీనడుమన్ మఱేమి యై

నా వినినారొ యంటి నని
నన్ బుడమిన్ రిపు లాక్రమించినన్
దావిగ తాత్ము లైనతలి
తండ్రులతో వనిఁ జేర నం చనెన్.

సీ. అంతలోన విధాత నాదేవి నన్నును
బిలువ నంపినఁ బోయి కొలిచి యుండ
సావిత్రి బ్రహ్మతో సత్యవంతునిమాట
కే మంటి వనఁ బెండ్లి కేటి మీఁదఁ
గద గండ మిపు డేమి మొదటి నారాయణు
చేతియొప్పు లేఖ వ్రాతఁ జూడు
మనుచు ముందఱ నుంచఁ దనకుఁ గా నిది దిద్ది
నుంచి సంప్రతుల వ్రాయించు మనియె
ననిన నది మేర గాదు నా కైన వ్రాసి
కొనెద నిప్పుడు మఱవక వెనుక నైన
స్వామి యుత్తరు విప్పింప వలయు ననుచు
వ్రాసికొని మమ్ముఁ బొమ్మనె వనజభవుఁడు.

క. అంతటను దేవి నాతో
వంత విడువు లేఖ బాగ వ్రాయించితి శ్రీ
కాంతుని యుత్తరు వొక్కటి
యింతే యయ్యె నిపుడమి కేఁగు మనంగన్.

ఇక్కడ కొంత గ్రంథపాతము.

నారదుఁడు, సత్యవంతుని జీవితపరిమాణమును, సావిత్రికిని నామె తండ్రికినిజెప్పుట, సావిత్రి ఏమయినను, సత్యవంతునే వరింతుననుట, సావిత్రీ సత్యవంతుల వివాహము, ప్రధానముగా నాలు ప్త గ్రంథభాగమున నుండఁబోలును.

గీ. అవధరింపుము పాండవేయాగ్రజునకు
ఋషివరుండు మార్కండేయుఁ డిట్టు లనియె
నటుల నా యత్తమామల కాత్మపతికిఁ
జెలఁగి సావిత్రి పరిచర్య సేయు చుండ.

చ. తమి గొని సత్యవంతుఁడును
దా నొకచొక్కపుఁబర్ణశాలయం
దమరినపువ్వుఁబాన్పునఁ బ్రి
యంబునఁ దేలుచు వింతవింతచం
దముల రమించుచుండి యొక
నాఁటినిసిన్ దెలవాఱుజామునం
దమరమునీంద్రుఁ డల్లయపు
డాడినయాపలుకుల్ తలంచుచున్.

సీ. మునుపు గుబ్బలరొమ్ము మనసు దీరగఁ గ్రుమ్ము
గ్గడు నొచ్చెనో యంచుఁ దడవి చూచు
మొదటగోటనుజెక్కు సదమదంబుగనొక్కఁ
దుదఁ దాఁకెనో యంచు వెదకి చూచుఁ
దొలుత వాతెఱకెంపుదొరలఁబంట ఘటింపు
వెనుక నాఁటెనో యంచు విచ్చి చూచు

ముందటఁ బైకొంచు ముచ్చటార రమించుఁ
  బిదప డస్సెనో యంచు పిలిచి చూచు
మున్ను మదికున్న పెనఁగొన్న మోహమునను
దగుతగము లెంచ కెంత కెంతకుఁ బెనంగుఁ
బిమ్మటను నాఁటిమాటకు సొమ్మసిల్లి
కోదుకు నేమిట నేమానోకో యటంచు.

క. ఈరీతి మనసు త్రొక్కట
తో రాతిరి కూటమీఁగతో (?) భోజన మై
కారాకూరము సేయఁగ
నారాకూఁతురు దినంబు లరయుచు నుండెన్.

క. చుక్కలజిగి మానెను కవ
జక్కవలకు వేడ్క సాగెఁ జక్కెరవిలుతుం
డెక్కడికో యేఁగెను దమ
కెక్కడి బ్రతు కనుచుఁ జీఁకటెల్లను డాఁగెన్.

ఉ. తూరుపు తెల్లనైన రవి
  దోవక మున్నుగ లేచి తానలం
కారము మీఱి వేఁడియుద
  కంబుల నత్తకు మామగారికిన్

గూరిమితోడ స్నానమున
కుం ఘటియించి ప్రియుండు వారికిం
గూరుచునాసపర్యలకుఁ
గోరిన దెల్లను దా నమర్చుచున్.

క. అలపతి పొలమునఁ దెచ్చిన
పలుదెఱఁగులకందమూలఫలముల నాయా
తలఁ బెఱిఁగి రుచుల నమరుచు
నలరుచు భుజియింపఁ బలికి నయ్యిరువురకున్.

గీ. ఇటుల వారికిఁ బరిచర్య నింపు చేసి
తాను భుజియింప నొల్లక తనకు వార
లానఁగుదీవన లెన్నుచు నొక్కచోట
నొంటి నేకాంతముగఁ గూరుచుండి యపుడు.

మ. మొదల న్నారదుఁ డాడి పోయినదినం
బున్ గూడ మున్నూటయేఁ
బదియా ఱయ్యె దినంబు లిఁక గణియిం
పన్ నాలుగోనాఁటికిన్
గద నారాయణపాదపద్మములు నా
కాంతుండు సేవింప నా

నది యీలో ఋతువేళ రా నిది యభా
గ్యం బింక నాపూన్కికిన్.

క. నిరు డీదినములనే కద
హరిహరి మఱి పెండ్లిపాటలై యుండుట లో
క్కురు గడవఁ గలరె జగదీ
శ్వరుఁ డిఁక నెటు సేయ నున్నవాఁడో తెలఁపన్.

క. కా నున్నది కా కుండునె
కానిది మఱియౌనె! కమలగర్భుఁడు మొదటన్
దా నొసట వ్రాసి యుండఁగ
నే నేల విచారపడఁగ నిటు నటు లంచున్.

క. ఈవగ్గ ననుఁ బుట్టించిన
సావిత్రికి లేనిబరవసము నా కేలా
నావలనఁ గాదువ లే దిఁక
నావల్లభుతోడి దయ్యె నాజీవనమున్.

క. అని సావిత్రిని గొలిచెద
ననుచుఁ ద్రిరాత్రోపవాసమగు నొక వ్రతమున్
మనమునను బూని యప్పటి
యొనరిక పరిచర్య సేయు చుండెం బతికిన్.

గీ. ఎంత దాఁ జెప్పినను భుజియింప కున్న
సత్యవంతుఁడు సేరి ప్రసంగముగను
దండ్రి కెఱిఁగింప వగచి యతండు వడిగఁ
గోడలిని బిల్చి కూరిమితోడ ననియె.

శా. తల్లీ యీావఱకుం భుజింపవట సం
ధ్యాకాల మాదాఁక నే
చెల్లంబో భుజియింప కుందురె మహా
సింహాసనస్వామి రం
జిల్లం గాంచినముద్దుపట్టివి మ తే
సింగారముల్ లేక నా
యిల్లుంజేరుటఁబట్టి యిట్టివెత లా
యెఁ గా మా యభాగ్యంబునన్.

ఉ. అన్నము లేక యున్న మఱి
య్యాఁ కలమైన ఫలంబు లైన నిం
దున్నవి నీవునున్ సరసి
యుంచి భుజింపక యుందు రమ్మ యా
కన్నులు లేనిదుఃఖమును
గానక యుందుము నీవు పోవ మే

మన్నది యేమి లేదుగద
వమ్మ యి దేమిటి కమ్మ యిస్మోయిఁక.

క. నాకూఁతు రనుట లే దిఁక
నీకోడ లటంచుఁ గంటి నీరు దొరుగఁగా
నాఁకటికిఁ దాళలే దని
మాకుఁ మాతండ్రి తెలిపె మగువా తొలుతఁ.

మ. అనుచుం గన్నుల నీరు నించుకొన స
య్యబ్జాక్షి పాదంబుపై
నెనయఁ వ్రాలి భవత్ప్రసాదమున నా
కిష్టాన్నముల్ లేవె బా
పనము త్తైదువు లెల్ల నోములు ఘటిం
పఁ నాకునుం నోమఁగా
మన సై పూనితి నీవ్రతం బొకటి మా
మా! దీన మే లొందెదుఁ.

శా. మళ్ళఁ మీర లనుజ్ఞ లీవలె నన్ఁ
మాయమ్మ కానిమ్ము మా
కెల్లఁ నీవొక తేప నాపదలుబా
య్యోనోముగా నోముమీ

తల్లీ నిన్నవుఁగాదనక్ వెఱతుమా
దారిద్ర్యముం బోయె నీ
వుల్లాసంబున నాదిలక్ష్మివలెనే
యుండంగఁ జూడఁగావలెన్.

గీ. అన్నినఁ బ్రియమంది సావిత్రి యుహారహంబు
మగని నెడఁబాయ కాయుత్తమామలకును
గొలువు సేయుచు మూఁడుపూటలు గ్రమించి
తెఱవ తరువాత నాలవదినమునాఁడు.

ఉ. ప్రొద్దున లేచి తాఁ బసపు
పూసుక కుంకుమ బొట్టు దీర్చి యా
పెద్దల కెల్ల మ్రొక్కి తన
పెన్మిటికిం బరిచర్య సేయఁగాఁ
బ్రొద్దొకజాము సాగుటయు
జ్యోతిని బిల్చి ప్రియంబుతోడ నిక్
వద్దన లేము చాలు నుప
వాసము పారణసేయు మింకిటన్.

క. అనినన్ మామకుఁ గోడలు
వినయంబున మ్రొక్కి రాత్రి విధుమండలముం

కనుఁగొనినదాఁక పారణ
యొనరింపఁగ రాదు కొదవ యున్నది నేఁడున్.

క. అని తెలిపి సత్యవంతుఁడు
పనిపూనుక కందమూలఫలములు తేరన్
వనమున కేఁగెడుకదలికఁ
గని యిడిబాగయ్యె ననుచుఁ గళవళపడుచున్.

క. ధవునిచెంగటి కరిగి పాదముల కెఱఁగి
వనుల వింతలు నేఁ జూడ వలయు ననిన
నెన్నఁడును గోర విది యేమొ హేతు వనుచుఁ
జెలియనునుఁజెక్కు ఱొమ్మునఁ జేరి పలికె.

మత్త. వేడుకన్ మును కేళికావని
వీథులం బువుఁబోండ్లతోఁ
గూడిమాడి చరించ నేర్చిన
కోమలాంగికి నీ కయో
నేఁడు ముచ్చట లయ్యె నీమృగ
నిష్ఠురాటవిలోన నా
టాడఁగా ననుఁ జెట్టవట్టిన
దయ్యెయింపుల కోసమే.

ఉ. మెత్తని నీ తనూలతిక
మేకొన నొల్లదు పైన నున్న నీ
తత్తర మెంచ నక్ష నిలువఁ
దాళదు నే నెటు లాడలేను నీ
యత్తను మామగారిని బ్రి
యంబున వేఁడుము మంచి దంచు నా
రుత్తరు విచ్చినం జనుద
మోవనితా వనితావు లారయన్.

మ త్త. అనిన భాగ్య మయ్యె నంచు
న త్తమామ గారికిన్
వినయ మొక్క మ్రొక్కి యొక్క
విన్నపంబు చేసెదన్
వినుఁడు మీ కుమారకుండు
నేఁ డరణ్యవాటికిన్
దనరఁ బోవు చున్నవాఁడు
నాకు ముచ్చ టయ్యెడిన్.

క. అందుల వింతలు గలవట
చందనముల వగల లతలచందమ్ముల మా

కందమ్ముల కుందమ్ముల
కందమ్ములఁ జూడ వేడుకలు కొనసాగున్.

క. నా కా వింతలు కనుఁగొన
నాఁకలియును దప్పి పుట్ట దలు గావున మీ
రీకోరినవర మీవలెఁ
జేకొని నామాట త్రోపుసేయకుఁ డనియెన్.

గీ. వగచి నాతల్లి నీవు నీమగఁడు వేడ్కఁ
బోయి రండని దీవించఁ బోయి కటికి
భావ మొకరీతిగా నఱపతికమైన
తెలివితోఁ బోయి రమ్మని పలికి రంత.

క. సావిత్రి యత్తమామల
చేవేడ్క ననుజ్ఞఁగొనుచుఁ జిత్తం బలరన్
సావిత్రీదేవిని మది
భావించుక మగనివెంటఁ బడివడిఁ జనియెన్.

క. ఇక్కరణిఁ బుణ్యదంపతు
లక్కాననమధ్యసీమ నరుగుచు మఱియున్
దిక్కులు కనరాకుండఁగఁ
గ్రిక్కిఱిసిన యొక్కవనిఁ జరించుచు నచటన్.

సీ. ఇంతేసి బలుమ్రాఁకు లెవ్వాఁడు వేయించె
నా కానతీ మనోనాథ యనిన
ఇంతేసి యేనుంగు లిం దుండ మన కేల
యీ లేమి తెలుపు ప్రాణేశ యనిన
ఇంతేసి తోఁపుల కేల కట్టరు నీళ్ళు
జీవితేశ్వర నాకుఁ జెప్పు మనిన
నింతేసిపొదరిండు లిచ్చట నుండఁగా
హృదయనాయక నగ రేటి కనినఁ

బొక్కిపొక్కి పడుచు నొక్కమాటాడక
కంటనీరు జాఱఁ గరఁగి కరఁగి
కటకటా విధాతఘటన యెవ్వరి కైనఁ
గడవవశమె యంచుఁ గడవడించు.

చ. కనుఁగవ విచ్చి కాంతునిమొ
గంబు నెగాదిగఁ జూచి నాథ పే
రోృన మనపెండ్లి నేఁటివఱ
కుఁ గ మఱి యెన్నిదినంబు లయ్యె నం
చన నొకవత్సరంబుసరి
యయ్యె నటంచు వచింప గుండె భ

గ్గనఁ బగులన్ మదిం బొగుల
హా హరియంచును గన్ను మోడ్చు చున్.

గీ. ఆత్మనాయక యీ జీబుటడవిలోనఁ
జండభానుండు రేలు దాఁగుండు నేమొ
యుండకుండిన నిటువంటి యెండతోడఁ
బ్రొద్దు గ్రుంకిన నేడకుఁ బోవ్రఁ జెపుఁడ.

సీ. కొమ్మ మేలుగఁ జనుగుత్తులఁ గనుపట్టె
గోరంటవలదె యో గుబ్బలాఁడి
లతకూన మోవి చల్లఁగఁ గనుపట్టెప
ల్లాగల నొక్కఁగ రాదె చిగురుఁబోఁడి
కలకంఠి పొగడ చొక్కము గాఁగ నెలుఁగిచ్చెఁ
జెవిమొగ్గి వినరాదె కువలయాక్షి
శ్యామ క్రొవ్విరివికాసము చూడ రాణించె
దండ కాసించరా దా లతాంగి

అనినఁ బతిచతురోక్తుల కల్ల నగుచు
ఖిన్నఁ బ్రత్యుత్తరము లీయ నాకుఁ దరమె
నారదుఁడు మీ మహత్త్వమంతయును మున్నె
తెలిపినాఁ డది నామది నిలిచి యుండె.

శా. ఆమ్మేఁ జూచితె ప్రాణనాయక గజం
బా పెంటి యేనుంగుతోఁ
గామక్రీడకుఁ బాటెడిం గలసి సిం
గం బుండుటల్ కానలే
దే మానో యన నేమి గాదు శరభం
బెంతే దృఢారంభమై
యామూలం గని పొంచి యున్నయది సిం
హంబున్ గ్రహింపం దమిన్.

క. అన నిది దైవాధీనము
వనజోదరుఁ డిట్లు జముని వారింపఁ గలం
డని సావిత్రియు దేవిని
మనమునఁ దలపోసి తల్లి మఱవకు మంచున్.

ఉ. కంటిని ఱెప్ప గాచు క్రియఁ
గాంతునివెంబడి జంట వీడఁబో
కంటి మెలంగెఁ దాను దన
ప్రాణము లాతనికై వసంబుగా
నుంటఁ బరుల్ హరింతు రను
యోజనయుం బలె వీరిఁ జూచి నే

నింటికిఁ బోవలే ననుర
హిం న్నిలిచెన్ నడిమింట భానుఁడున్.

ఉ. అంతట సత్యవంతుఁడు ని
జాంగనతో నిఁకఁ బోవ కుండినన్
వంతలఁ బొర్లుచున్ ముసలి
వారలు బారలు చాఁపుచుందు రో
కాంతరొ దేవపూజలకుఁ
గావలెఁ దావులపూవు లంచుఁ దా
నంతట నన్నభూజముల
నందినపూవులు గొన్ని కోయుచున్.

చ. కరడియ చూచి చాల దని
క్రమ్మఱ సంపఁగికొమ్మ వంచి పైఁ
దిరిగినకొమ్మకై నిగిడి
తీయఁగఁ బుప్పొడి కంట రాలఁగన్
జులుకుచుఁ జుక్కనం దుడుచు
చున్ విరికొమ్మ వదల్చి చాలుఁ గ్రొ
వ్విరు లిదె బాల యందుకొన
వే యని చేతి కొసంగి దీనతన్.

మ. తల దిమ్మెత్తెను మోవు మోచుక్రియ డెం
దం బేమొ వెక్కెత్తిన
ట్టుల కానంబడె మేను తో(ప్రు)పువడిన
ట్టుల్ వాలెడిఁ గొమ్మలో
శిలవో లేఁ బరువయ్యెడిం గడుపులోఁ
జే పెట్టి గాలించు బా
గుల జాలయ్యెడు బోటి తాళుకొన నా
కున్ గూడ దావంతయున్.

శా. కొమ్మా పట్టు మటంచుఁ జెక్కు నునుచె
క్కుం జేర్చుచున్ వ్రాలి యో
యమ్మా నే నినుఁ జూడనైతిఁ గదె య
య్యో యెంత చింతింతువో
యమ్మా యా విధి యింత సేయు నని యా
హా కానలేనైతిఁ గా
మమ్ముం బ్రోవు ముకుంద మాధవ హరే
మాం పాహి సర్వేశ్వరా.

చ. అని నిదురించురీతి నయ
నాంబుజముల్ మొగిడింపఁ జూచి యే

మనక పతివ్రతాతిలక
మంత హరిస్మరణాంతరంగయై
కనుఁగవ నీరు నించక వి
కారము లేక గరంబు మ్రింగి వ్రా
లిన శివుచెంత నున్నసతి
లీల నిజేశునిఁ జూచు చుండఁగన్.

వన. కనియె ముంగలఁ గాలమేఘుని
కాశగాత్రుఁ బవిత్రునిం
ఘనవిహారకు రక్తతారకుఁ
గాంచనాంబరధారకున్
జనభయంకరు ఘోరకింకరుఁ
జండిమప్రతిశంకరున్
కనదుదార? కంటకుండల
కాంతు నంతఁ గృతాంతునిన్.

క. అప్పురుషుఁడు చేపాశము
విప్పుకొనుచు రాఁగఁ జూచివిభునిన్ ధరపై
నొప్పుగను డించి మ్రొక్కుచు
మెప్పుగ నంజలి యొనర్చి మిక్కిలి భక్తిన్.

గీ. అయ్య యెవ్వర వీవు నా కాన తీవె
యడవి నిటు లున్నమమ్ము నీయెడవినియము
ధర్మరాజునుబోలెఁ బ్రత్యక్ష మైతి
రేమి సేయఁ దలంచితి రోమహాత్మ.

చ. పగతుర నైనఁ గోపమునఁ
బాఱఁగఁ జూడని యీకృపాళునిన్
వెగటుగఁ జూచి చేరెదవు
నే నబలన్ మఱి యేమి నేర నా
మగఁ డితఁ డోమహాత్మ యన
మానిని నీమగఁ డౌటనే సుమీ
మిగిలినవారిఁ బంపక మొ
మే మరుదెంచితి మేను గాలుఁడన్.

ఉ. అతులపతివ్రతాతిలక
వమ్మాటను కంటివి నన్నుఁ గాన రా
నితరుల కేను ద్రోవ విడు
మీతఁడు సంతతవిష్ణుభక్తుఁ డో
యతివరో కాల మెవ్వరికి
నైనను దాఁట వశంబు గాదు పో.

మ్రితఁ డిదె విష్ణులోకమున
కేఁగెడు మాపురిత్రోవగా ననన్.

క. హరిభక్తుల కేటికి నీ
పురిత్రోవ యటన్న లోకమున 'రాజ్యాంతే
నరకం ధ్రువ' మనువాక్యం
బెఱుఁగవె యెన్నాళ్లు రాజ్యమేలఁ డెయితఁడున్.

మ. అనుచున్ దొంతరచిక్కుఁద్రాటను నృప
ప్రాదేశమాత్రాత్మ జీ
వుని బంధించి యముండు పోవఁ గని పు
ష్పంబోఁడి ప్రాణేశు వెం
టనె రాని మ్మని మ్రొక్కి పూలఁ బొదరిం
టం డాఁచి వెన్నంటఁ గ
న్గొనియున్ జూడక దక్షిణాభిముఖుఁ డై
ఘోరంపుమార్గంబునన్.

క. ధర్ముం డీగతిఁ జని చని
కన్గొన్ సావిత్రిఁ జూచి కోమలి యటపై
దుర్మార్గము నడఁ జాలవు
నిర్మలమతి వలదు వలదు నిలువు మటన్నన్.

గీ. విభుని విడనాడి దుష్టులవెంటఁ బోవ
నదియ ధర్మాత్త దుర్మార్గ మండ్రు గాక
వరునితోఁ గూడి సత్యహావాసనుగను
మంచిత్రోవను బోవ సన్మార్గ మనరె.

క. కావున సన్మార్గం బిది
మీ వెంటనె రాఁగ ననిన మెచ్చితిఁ దరుణీ
నీవల్లభుజీవము వెలి
గా వేఁడుము వర మొకటియుఁ గరుణింతు ననన్.

ఉ. స్వామి మహాప్రసాద మల
సాల్వమహీపతి యై చెలంగుమా
మామయు నత్తయున్ మొదటి
మార్గమునన్ బహురాజ్యవైభవ
శ్రీమహనీయులై ముదము
చెందుచుఁ గన్నులఁ జూచునట్టు లీ
వే మముఁ బాసి యెంత పల
వింతురొ కన్నులు గాన కవ్వనిన్

క. అన మంచిది నీ విచ్చ నిలు
మనుచున్ వడివడిగఁ జనఁగ నంటిపఱచుచున్

వనితామణి యాదినమణి
తనయునకుఁ నెనరు పొడమఁగ నిట్లనియెన్.

గీ. ధర్మదేవత వందు రందఱును నిన్ను
నన్ను నాభర్త నెడఁబాప న్యాయ మగునె
వరునిజీవము నాదుజీవమును బెనఁచి
చేకొనఁగ రాదె నే నంత మీకు బరువె.

గీ. ఏడడుగులు మాటాడుచుఁ
గూడ న్నడచినను దెలిసికొన నేస్తము నీ
తోడంబుట్టినజమునకు
జోడుగ సమవర్తి నన్నుఁ జూడకు వలదే.

క. అనఁ దిరిగి చూచి తల్లీ
తనుదూఱఁగ నేమి నే స్వతంత్రుఁడ నటవే
కొనిపోవ నుంచిపోవక
వనజాక్షుఁడు దక్క నొకరివశమే తలఁపన్.

గీ. ఇంత యేటికి నిన్ను వహించుకొనుచు
దినము నీచేత నోమించుకొనినతల్లి
యగుట సావిత్రియును బిల్లతగులు వడిన
హంసియునుబోలి తిరుగు నియ్యంబరమున.

క. తనచేతఁ గాక తక్కిన
ఘనులకు మొఱ చేసి చేసి కాకుండిన నా
వనరుహానయనుని వైకుం
ఠనివాసుని వేఁడుకొన నటఁ జనఁ దలఁచెన్.

క. ఇటు గనుక ధ్రువునిజీవం
బిటు వేఁడక తగినవరము నేదైనను నొ
క్కటి వేఁడుము నే నొసఁగెద
దిటముగ నన మదిని బొదలు తెగువదొలంకన్.

క. కూఁతురు నల్లుఁడు నిచ్చట
నీ తెఱ వగుమాట వినిన నెంత పొగులునో
మాతండ్రి యపుత్రకుఁ డిఁక
నాతనికిన్ సుతులు నూర్వు రగువర మీవే.

గీ. అనిన నారీతి నిచ్చెద నడల వలదు
నిలువు నాతోడ నాతోడ నీవు రాకు
మనుచు బిఱబిఱచనియె మీయయ్య యనిన
ధర్మజుఁడు వల్కె మునికి సంతసముతోడ.

క. మాయయ్యపలుకు లెఱుఁగుదు
మాయెడ సావిత్రి చనియె నంటి వపుడు నా

రాయణుకడ కామా కే
మామెం దెలుపు తాపసో త్తమాయని వేడన్.

క. విని మార్కండేయమహా
ముని తా నిట్లనియె నట్లు మోహాముకతనన్
వినువీథిని దిరుగ జగ
జ్జనని మహాయోగమూర్తి సావిత్రి దయన్.

క. తనమనోహరుఁ డైనయవ్వనజభవుని
తోడుక పోయెద శ్రీపతికడ కతండు
తాను మనవిగఁ దెల్పి పాదములఁ బడినఁ
గా దనఁ డటంచు సత్యలోకంబు సేరి.

క. నిగనిగనిమిద్దెలో ము
ద్దుగ గాయత్రీసరస్వతులచే విద్యల్
వగవగను వినుచుఁ గనుచున్
దగుచున్ నగు చున్న వేళఁ దానట్టు చనఁగన్.

సీ. వడి లేచి యిదె యమ్మవారు వచ్చి రటంచుఁ
గడమబోటులు మ్రొక్కి కడల నిల్వఁ
దా వీణతో లేచి రా వక్క యని సర
స్వతి మెదు రేఁగి చే సాఁచి దివియ

వేదాంత మడుగుటల్ వెస నిల్పి గాయత్రి
చెలియ ర మ్మనుచు నవ్వాలికి జరగ
రా రమ్ము రాఁగదే రావె రావో యంచు
నల్లాగంబులతోడ నలువ పిలువ
వచ్చెద నటంచుఁ దలగడవలను చేరి
యజుని చెవిలోన గుసగుస మని యటంచుఁ
గొంత యేకాంతముగఁ దెల్పఁ గొదవ వినక
మును పెతలయూఁచెఁ బోరాదుమనమటంచు.

క. మఱి వినుఁ డని గాయత్రీ
సరస్వతులు తెలుప వినుట చాలును మీరే
మెఱుఁగ రిది మొదటిపుట్టువ
యరసినచో నాకు నేర మగు నేవెఱతున్.

గీ. అనిన సావిత్రి బ్రహ్మతో ననియె నీవు
స్రష్ట వన్నియుండి మఱచుటే స్రష్టతనము
నోరు మూసినఁ బెడతల నుడువు దనుచు
నలువ ని న్నెంతు రాజసం బలరె నిపుడు.

క. నీపాప మేమి సేయుదు
వాపాప మహిన్ జనింప నటు చేసినదే

నాపాపము నాపాలిటి
యాపాపం బవ్వలించు హరి గలఁ డింకన్.

మ. అదియున్ జూచెదఁ బోయి వచ్చెద నటం
చందుండి సావిత్రి తా
మది భావించినయంత వేగ విరజా
మాంగల్యరంగన్నదిం
గదియం జేరి కిరీటకుండలయుగ
గ్రైవేయముక్తాసరాం
గదపీతాంబరశంఖచక్రధరులం
గాంచెన్ సరూపాఢ్యులన్.

క. చూచుచు వైకుంఠపురం
బాచెంతం దోఁచినంత హరి హరి యనుచున్
దోఁచినగతి వర్ణించుచు
నాచాయన్ రాజవీథి నరుగుచు నచటన్.

సీ. చతురంగబలములసందడిని సునంద
కుముదు లుండెడుహజారములు చూచి
యందందుఁ బుష్పదంతాదు లాయత్తమై
వసియించుకొలువుచావళ్లు దాఁటి

వచ్చినదొరల విష్వక్సేనగరుడు లి
మ్ముల నిల్పి పెండ్లిచౌకలు గ్రమించి
సమయ మాదాఁక నీశ్వరనారదుల్ చద
రంగ మాడెడుచప్పరమ్ము లరసి
యవల శుకసనకసనందనాదు లొంటి
నగజచేఁ దత్త్వముల్ వినునగరు చొచ్చి
సమయ మదుగక నవమణిస్థగిత మైన
వనజనాభునిపడకయిల్ వడిగఁ జొరఁగ.

క. నిలునిలు మని జయవిజయులు
తళతళ మనుపసిఁడికట్లఁ దగుబెత్తములన్
నిలుపఁగ నగి ననుఁ బోవన్
వల దను నేకాంత మేమి నాకుం దడయే.

గీ. ఎన్నివరుసల నుత్తరు విచ్చినానొ
కింతత్తారతమ్యంబు లే మెఱుఁగలేరు
పోని మీ రైన నే వచ్చినా నటంచు
వడిగఁ జని తెల్పి రం దన వారు నగుచు.

క. ఓవెట్టితల్లి తెలియదె
మీవద్దనె కొలిచినారమే వా రెల్లన్

మీావలె దుడుకులు చేసిరె
పో వల దన నిలువ లేదె పోపొ మ్మనఁగన్.

క. నే పోవ కుండ ననఁగా
నే పోవఁగనీ ననంగ నే పోదు ననన్
నే పోనీ నన నలివలి
తై పెదపెదమాట లయ్యె నవు డట్టియెడన్.

సీ. పందిటిబో పట్టుపల్లి యున్నవిధంబు
పెదవి గ్రోలుచుఁ గొంత వదలుతీరు
నే మోము పలి కిప్పు డే మంటి ననురీతి
వినుమాట తప్పు నూఁకొనెడుదారి
మఱిమఱి మిఁతితప్పమడుపు లందు తెలియంగు
గోట నొక్కినఁ దాళుకొనెడినీటు
చే విదల్చుచునట్టె చెవి యొగ్గుచందంబు
బయలు తప్పక చూపు పఱపుపోఁయలు
చూచి నాస్వామి యెక్కడఁ జూచె దిపుడు
నీకు నాతోను నాతోన నీవు తెల్పు
మనుచు నిందిర తను వేఁడ నల్ల నగుచు
వనిత మఱి యేమి లే దని వరదుఁ డపుడు.

సీ. బురుసారుమాలతో నరవీడువిరిపూల
నొగి జాఱుసిగ కేల నొత్తికొంచు
వడి లేచుచోఁ జుంగు పుడమిఁ జీరుపసిండి
నీటుదుప్పటి వల్లెవాటు గొంచు
మినుకుజన్నిదముతో మెలిగొన్న ముత్యంపుఁ
తెలిసరుల్ చిక్కులు దీర్చుకొంచు
మొదటఁ దబ్బి బ్బాట మొనవ్రేళ్ళఁ గై జాఱు
నుంగరంబులుఁ జక్క నుంచుకొనుచుఁ
జిటులుగంధంబు చెక్కులఁ జెమరుచెమట
చెదరుతిలకంబు చిఱునవ్వు చెన్నుదొలఁక
జిలుగుపావలు ద్రొక్కుక కలిమిచెలువ
యొసఁగుకైదండతో వింతసొగసు మీఱి.

క. వాకిటికలకల మే మని
శ్రీకాంతుఁడు వెడలి నలువచెలువం గని యే
మీ కోడల నీకలకల
మాకానరుతాళుకొనుము మముఁజూచియనన్.

చ. పదములమీఁద వ్రాలి సిత
పద్మవిలోచన బంధమోచనా

వదనవిధూతచంద్ర శివ
వర్ణిత నిర్మలకీర్తిసాంద్ర నీ
రదసమగాత్ర! లోకనుత
రమ్యచరిత్ర భవత్కటాక్షముల్
బదిలముగాఁగ నమ్మి యొక
బాలను జేరిడి నేను పెంచితిన్.

క. దేవర సకలం బెఱుఁగుదు
రావనితకుఁ బ్రాణనాథుఁ డగువిమలాత్మున్
దావకభక్తునిఁ గొని యదె
పోవుచునున్నాఁడుజముఁడు పొరిఁదనపురికిన్.

గీ. అనఁగ నంతలోన నతిరయంబున నొక్క
విష్ణుదూత వచ్చి వినయముగను
దేవదేవ స్వామి దేవరభక్తునిఁ
బూని జముఁడు తోడుకపోఁ దొడంగె.

మ. అనుమాటల్ విని యేడ నేడఁ బద యా
నా దేవి నీ వాడువాఁ
డును వాఁడేకద కూడి రమ్మనుచుఁ జూ
డ్కుల్ భూమిపైఁ బాఱ నె

వ్వనిదిక్కుల గనుఁగొనక పేరుకొని వి
ష్వక్సేనునిఁ బిల్చి నీ
వును నీవారలుఁ గొల్వుచావడిన ని
ల్వుం డంచుఁ జే వీచుచున్.

క. గుబ్బలబ్బరువున వడఁకెడి
లిబ్బులబిబ్బోకవతిని లీలం గేలన్
గొబ్బునఁ గౌఁగిటఁ జేర్చుక
నిబ్బరమున గరుడు నెక్కి నిండినవేడ్కన్.

సీ. మొనసి పన్నగవైరి తనరెక్కలు ముడించి
కొని వగఁ దగ మొట్టుకొనుచుఁ జనఁగఁ
దగిలి చిల్వలరాజు తనవేయుపడగల
గొడు గెత్తి బుసకొట్టుకొనుచు నడవ
నంటి వేలుపుమౌని యరవీడుజడలతోఁ
దమవీణ పలికించుకొనుచుఁ బఱువఁ
గదిసి తక్కినవార లదె మించె నిదె కూడు
కొనుఁ డంచు వగరించుకొనుచు సరుగ
మించి గిబ్బ తేజీ దుమికించుకొనుచు
దేవి సావిత్రి యచ్చటి త్రోవఁ జూప

వెనుక బ్రహ్మాదు లింతంత వెంట నంట
నశ్వపతిపుత్రి కపుడు ప్రత్యక్ష మయ్యె.

క. ఈకరణిఁ గరుణతోడను
వైకుంఠనివాసుఁ డైనవనజాక్షుఁడు ప
ద్మాకాంతాయుతవక్షుఁడు
వీకంబొడచూపభయమువినయముతోలఁకఁగ.

ఉ. ఆయెడ మ్రొక్కుచుఁగ ముకుళి
తాంజలి యై చెలి సన్నుతించె నా
రాయణ వాసుదేవ హరి
యచ్యుత కేశవ నారసింహ కం
జాయతపత్రనేత్ర దను
జాంతక మాధవ పక్షివాహ నా
కాయము నాదుజన్మమును
గన్నులుఁ బావన మయ్యె నీదయఁగ

నాగబంధము.

చ. నగహరి దేహసార సుజ
నా జగదుత్తమ యేకవీర మం
దరధర పూతహారసర
నారదవిగ్రహ గౌరమేదురాం

బర శుక మోదకార జన
మానవవర్ణిత శౌరి కోవిదా
చరణ రమామనోరమణ
బాణకరచ్ఛిద ధీరపావనా.

సీ. ఈఁదుచు జలరాశిపైఁ దేలు వొకవేళ
నూరకే మునిఁ గుందు వొక్కవేళఁ
బొలుపుగా మొగము ద్రిప్పకయుందువొకవేళ
నుగ్రంబుగాఁ జూచె దొక్కవేళఁ
బ్రభువులఁ జే సాఁచి ప్రతిమాలు దొకవేళఁ
జక్కఁగాఁ జెండుదు వొక్కవేళ
రాజవై ధర యెల్ల రక్షింతు వొకవేళ
గ్రక్కునఁ బెకలింతు వొక్కవేళ
నుందు వొకచోటఁ గదలక యొక్కవేళ
దిక్కులల్లాడఁ దిరుగుదు వొక్కవేళఁ
బరిపరివిధంబు లగుమీ ప్రభావ మెఱుఁగ
బ్రహ్మకైనను దరమె యో పద్మనాభ.

ఉ. ఇంతటిమీమహామహిమ
యించుకయుం గననైతి నంచుఁ గొం

డంతటివాఁడు గ్రుంగఁబడి
యల్లదె మ్రొక్కి నుతించసాగె నీ
యంతకునిన్ భవత్కరుణ
నారయుఁ డీతనిచేత నామనః
కాంతునిప్రాణ మున్న దటు
గావున స్వామికి విన్నవించితిన్.

మ. అని నానాగతులన్ నుతింప వరదుం
డాకాలునిం జూచి నే
మునుపుం దెల్పనె యెంత తెల్పినను నీ
మూఢత్వమే పోకపో
యె నరయో యాతనివిష్ణుభక్తి వినవో
యీ సాధ్వీచారిత్రమున్
మనసావిత్రి వహించుటల్ కనవొ వై
నా యింత గర్వింతువే.

ఉ. అంతక నిన్ను నీపురికి
నంపుదు నింతకు నేఁటి కీ మహీ
కాంతుఁ గృపాంబుధిన్ బ్రదుకు
కంటి పతివ్రత లున్నత్రోవ నీ

వింతటినుండి పోయిన స
హించను నీమన సంచుఁ బల్కె యో
యింతిరో నీకు నీపురుషు
నిచ్చితి నీపతిభక్తి మెచ్చితిన్.

గీ. వనిత వేయేండ్లు కైదువతనము గలిగి
యింట సంపద పూలచే రెత్తినటుల
కలిగి కొడుకులు మనుమలు కల్గి మనుము
తరుణి నానాఁటఁ దామరతంప రగుచు.

మ. అని దీవించుచు శ్రీనివాసుఁ డటఁ దా
నంతర్హితుం డైన వెం
టనె బ్రహ్మాదులు పోయి రంత నృపు ప్రా
ణంబుల్ జముం డిచ్చి పో
యెను సావిత్రియు నాపతివ్రతను దా
నెంతేని దీవించి యా
త్మనివాసంబున కేఁగె నం చనఁగఁ బ్రే
మన్ ధర్మరా జిట్లనెన్.

గీ. ఎంతభాగ్యవతియొ యెంచంగ సావిత్రి
యంతదేవిఁ గొలిచి యముని గెలిచె

శంఖచక్రధరుని సత్యంబుగాఁ జూచెఁ
బులక లొదవె నవలఁ దెలుపుఁ డనిన.

శా. అంతర్ధర్మనృపాల వింటె సతి తా
నానందవారాశిచే
నంతస్తాపము లెల్లనుం దడిపి య్యా
హా నోముమే లంచుఁ ద
త్కాంతారంబులు దాఁటి యొక్కపాదపాం
తం గాంతుదేహంబు దా
నెంతే హేలను దీయుచున్ దొడలపై
నింపొందఁగా నుంచుచున్.

ఉ. కాంతునిమో మెగాదిగను
గన్గొని చూచుచు నుండునంతలోఁ
గొంతటు కన్నులం బులుము
కొంచును నిద్దుర మేలుకొన్నటా
యెంతయుఁ దోఁప లేచి యిది
యేమి పడంతుక లేవ నైతి వీ
పొంతల నింతగా నిదుర
వోవఁగ నిత్తురె ప్రొద్దు వ్రాలెడిన్.

మ. కలకంఠీ కల గంటి నే నొకటి యిం
కం దెల్వీరా లేదు న
న్నెలుఁ గొక్కండు గ్రహింప వెంటఁ బడ నే
నెందేని నేఁగంగ న
వ్వల వేఱొక్కపడంతి యొక్కరునిఁ దే
వాఁ డామృగంబుఁ శరం
బుల నేయన్ విడిపించుకొంటి నదియే
మో చూచిన ట్లయ్యెడిన్.

ఉ. అన విని నవ్వి మంచికల
యౌ నిది సీకల రేపు విప్పెదం
గనుఁగొను మల్లపశ్చిమన
గంబున నర్కుఁడు గ్రుంకెఁ బైపయిం
దనుజులఁ బోలి గాయములఁ
దాఁకుట నెత్తుటఁ దోఁగి నిల్వఁజా
లనికతనన్ ధరం బడిన
లాగు గనంబడెఁ జూడఁ జూడఁగన్.

చ. తొడతి జముండుఁ దానుఁ దవ
దూతలతో రవిఁ గ్రమ్ముకొన్నయా

వడువునఁ జీకటుల్ గవిసె
వల్లభ నద్దెస వానిఁ దోలఁగా
నుడిసినవేల్పులో యనఁగఁ
జుక్కలు రాజిలె సేదదేఱి మె
ప్పడుబలెఁ దెల్వితో నిలిచెఁ
బ్రొద్దనఁగా నెల దోఁచెఁ దూర్పునన్.

క. అని యుపమ మీఱఁ బల్కిన
విని యా నో నతనికీర్తి వెలసినరీతిన్
బెనఁగొని నలుదెస వెన్నెల
కనఁబడె నిది పట్టపగలు గావలెఁ జూడన్.

ఉ. కాంతరో చూడు త్రోవ యిదె
గానఁగ నయ్యెడు మెల్లమెల్లనే
యింతటఁ బోవఁగా వలయు
నింటికి నొంటి నిటుండ రాదు నో
వంతగ లే దొడల్ చులుక
నైనది తల్లియుఁ దండ్రి నేఁడు తా
మెంత విచార మందిరొక
దే ననుఁ బాసిక నేమి సేయుదున్.

సీ. గడియలో నలుమాఱు కౌఁగిట నను జేర్చి
యొడ లెల్లఁ దడవక యుండలేరు
నిమిషంబు తమచెంత నిలువ కుండిన నన్ను
నొకటఁ జేరఁ్కొని పిల్వ కుండలేరు
గోరంతసేపు నేఁ గూరకుఁ బోయున్న
నూఁతకా లూని రా కుండలేరు
క్షణము నే భుజియింపక పరుండినను శౌరి
కొగి మ్రొక్కి మీఁ దెత్త కుండలేరు

పండి పడ నున్నపండు లై యుండువారు
రెండుకన్నులుఁ గానరా కుండువారు
నాకుఁ బలవించి పలవించి నన్నుఁ దలఁచి
తలఁచి తా రేమి తలఁచిరో తెలియరాదు.

చ. అడవుల మాకడ౯ దపసి
వై యొకరాజ్యసుఖంబు లేక ని
న్నడలఁగఁ జేసెనే నలువ
యాకలముల్ గొని తెచ్చె దయ్యొ నా
కడుపునఁ బుట్టి యుందు కొడి
గట్టఁగఁ జేసెను దైవ మయ్యయో

కొడుక యటంచు నా కడలు
కూరిమి తల్లిపు డెంత గుందెనో.

క. సంతానమువలె నీ వొక
సంతానము గలిగి తిదియు సంపద యని న
న్నెంతయుఁ గొనియాడును నేఁ
డింతీ నాతండ్రి చింత నెంత పొగిలెనో.

మ. అని చింతింపఁగఁ గాంతయుం బొగిలి దుః
ఖాక్రాంత యై కాంతునిం
దనహస్తంబుల వ్రాల్చి యెత్తి తెలి వొం
దం జేయుచుం గౌఁగిటం
గొనుచున్ దేహము దువ్వుచుం దుడుచుచున్
గొప్పున్ ముడిన్ వైచుచున్
దనడాకేలఁ గుఠారమున్ గరిడీయుం
దాఁ బూని లీలాగతిన్.

గీ. తనదువలకేల నతనిమే నొనర గ్రుచ్చి
యతనిడాకేల నెగనెత్తి యానుకొనఁగఁ
దనదువలమూపుపై నుంచి ధవుని నచట
వనిత మెల్లన నడిపించుకొనుచు మగిడె.

ఉ. ఇక్కడ నాశ్రమస్థలిని
వృద్ధులు పుత్రుఁడు రాక యున్కికిం
బొక్కుచు నాల్గుదిక్కులకు
మోములు ద్రిప్పుచు బారఁ జూపుచున్
వెక్కుచు నోకుమార యని
వేమఱు గొంతులు రాయఁ గూయుచున్
జెక్కులు దీయుపక్షులన
నిల్చి రిఁ కేమని తెల్ప నవ్వేళన్.

శా. ఈలీలం బలవించుచున్ గరము లెం
తేఁ జాఁపుచున్ మింటికై
యోలోకేశ్వర యోగజేంద్రవరదా
యోప్రాణిసంరక్షకా
యోలక్ష్మీపతి మాకు నీవె శరణం
బోతండ్రి మాపుత్రునిం
బాలుం గానఁగఁ జేయు మంధకుల మా
పద్బాంధవా యంచనన్.

ఉ. అంత వరప్రభావమున
నప్పుడె కన్నులు వచ్చి నద్దైసన్

వింతగ దంపతుల్ గనుచు
నేఁ డిది యేమి సుతుండు రానిబల్
వంతఁ జరింపఁ గన్ను లెటు
వచ్చె నటంచును గన్నులందు నీ
రెంతయు నాన నెప్పటిర
హింగ గను గాననివారలుగ బలెగ.

క. తడఁబడుచు నడవి నలుగడ
నడలుచుమునివరులఁగొడుకునడుగుచునుండగ
బడఁతియుఁ దానును సంతస
మడరఁగ నలసత్యవంతుఁ డపు డేతెంచెగ.

చ. తనయునిఁ జూచి బారఁగొని
తల్లియుఁ దండ్రియుఁ గౌఁగిలించి మో
ము నెడఁద మోపుచున్ శిరము
మూర్కొని పేర్కొని యొక్కమార బా
లునివలె నింతసే పడవి
లోఁ జరియింపుదు రయ్య మాను లె
ల్లను దెలుపంగఁ బ్రాణ మొక
లాగున నిల్చితి మేమి చెల్పఁగగ.

క. నావుడుఁ దండ్రీ యా నని
తా వని కేఁగుటయు బడలి తా వ్రాలుటయుం
దా వెగటుగఁ గల కనుటయుఁ
దా వచ్చుట దెలుప సాధ్వి తానిట్లనియెన్.

సీ. ఓమామ నారదుం డొకనాఁడు దెలిపె నీ
ఘనుసకు నేఁటికి గండ మనుచుఁ
గాన నేఁ డీతనితోఁ గాననంబున కేఁగి
నే నుండ నీతండు నిద్రవోవ
జముఁడు ప్రాణము గొంచు జరగనే వెంటనె
చన దయచేసె నాజముఁడు నాకుఁ
గొన్ని వరములు మీకు నయనముల్ రాజ్య
మును గల్గ మాతండ్రి తనయులఁ గనఁ
దుదను నే నోముసావిత్రి తోడుక రాఁగ
నపుడు మనపాలి శ్రీకాంతుఁ డరుగుదెంచి
మీతనయుజీవ మిప్పించి మిగుల నన్నె
దయను దీవించి చనె నని తరుణి పలుక.

గీ. పులక లొదవంగ నానందజలధిఁ దేలి
నిలిచి దంపతు లోతల్లి నీవు గలుగ

మళ్ళి బ్రదికితి మాపద లెల్లఁ బోయె
వనిత మాపాలి భాగ్యదేవతవు నీవు.

క. అని కొనియాడఁగ నచ్చటి
మును లాగుణవతికి సతికి మ్రొక్కుచు నెంతే
వినయమున వారుఁ దాముం
దనరుచు నుండంగ నొక్కనాఁ డరుదందన్.

ఉ. ఉక్కదగన్ దగన్ బదుగు
రూడిగముల్ వెనువెంట నంటి రాఁ
జుక్కగతిన్ గతిం గులుకు
చున్ దెలిమించువయాలి తేజిపై
నెక్కి హుటాహుటిం దనయు
నెప్పుడు చూతు నటంచు నశ్వరా
జక్కడి కేఁగుదేఱఁ గని
యందఱు నెమ్మది సంభ్రమించుచున్.

గీ. అపుడు మ్రొక్కెడువారు మే లడుగువారు
మెచ్చుకొనువారు దీవన లిచ్చువారు
నగుచు నొక రొక్క రటు నిటు నరుగుచుండ
బ్రహ్మచారి యొకం డటు పాఱుదెంచి.

సీ. పొదివె నల్లదె మహాద్భుతఘాటి రథకోటి
పటుకేతుపటపటపటలతోడ
నడచె నల్లదె మదోన్నదమదావళఘటల్
మణిఘంటికాఘణంఘణలతోడఁ
గవిసె నల్లదె నిరాఘాటఘోటకము లు
త్కటఖురాహతచిటపటలతోడఁ
జేరె నల్లదె రణశూరవీరభటాళి
బహుళకూజితకహకహలతోడ

సాల్వపుర మంట చండప్రచండవీరు
లనెడువారంట ముగురంట యదిగొ చూడుఁ
డీడకేనంట వచ్చుట లీనృపాల
వరులపైకంటచనుఁడంచుఁ బలుక నపుడు.

సీ. పులితోళ్ళు నారచీరలతోడ బంధించి
దర్భగంటులలోన దాఁచువారు
కల కమండలువుల మొలబంటినీళ్ళలో
ముంచి కానక యుండ నుంచువారు
సమిధల మోపు పచ్చనియాకులను గప్పి
తొడిఁబడఁ బొదలలోఁ దూర్చువారు

యజ్ఞసాధక మైనయరణులకోవులఁ
జెట్టుపైఁ గొనగొమ్మఁ గట్టువారు
గుమిగఁ బసిబిడ్డ లిల్లాండ్రు తమరుఁ గూడి
వడి నిజాశ్రమభూమికి వచ్చువారు
నైన మునిముసినవ్వాతో సరయు చండ
నృపుల కిట్లనె నొకచారుఁ డెదుట నిలిచి.

క. ఖండించెద మని వీరుఁడుఁ
జండుఁడును బ్రచండుడిదిగొ చను దెంచిరి మీ
రుండకుఁ డిఁక నెట కేనియుఁ
బొం డెఱిఁగించితిని నేను బూర్వుం డగుటన్.

వ. అని పలుక సత్యవంతుఁ డలుక పొడమి తన
పడంతికనుసన్నఁ గదచంబునకుఁ, గవలుతను
కంబునం దనువునఁ బులకజాలంబు లొదవ
జననీజనకులకును మామకుం బ్రణమిల్లి దృఢ
కఠోరంబగు కుఠారంబు కేలం గొని యశ్వపతి
యనుమతి నతనితురంగారోహణంబుఁ జేసి
యుద్ధసన్నద్ధుండై గొబ్బున నబ్బలంబుల కెదురు
కొని నడవం గని చండ ప్రచండవీరు లుద్దం

డభుజాదండమండలీకృతకోదండులై యొం
డొరులం బురికొల్పి ముంగలం జతురంగబలం
బులం గవియింపం బెంపున నప్పుడు పొడమం
బ్రొద్దుపైపయిం బెళపెళన యుఱుమునుఱు
ములం దళతళ మెఱయుమెఱపులం గ్రమ్ము
పొడిపొడిమబ్బులయుబ్బునం బెడబొబ్బలన్
ధగద్ధగ విచ్చుకత్తులం జుట్టి ముట్టిన నట్టెట్టి
యత్తెట్టుల పైకిందోలినఘోటకంబు నూంకి
యరుణకిరణసమానానూన నానాబాణజాలం
బులం బఱపిన నవి పుట్ట వెడలు పాములవడు
వున నేదు చిమ్మినకైవడిం గఱుందుఱుంగలు
మూంగినబాగునన్ జల్లువాన గొట్టినపెల్లున
రాల రువ్విన తెఱంగున రింగురింగున బిసబిసం
గవిసిన నవిసినరథంబులుం గెడసినగజంబు
లుంబడినతురంగంబులుం జడిసినబలరిబులుం
దునిసినవిండ్లును రాలినభూషణంబులున్ దొర
లుగొడుగులును విఱుగు కేతనంబులును
బ్రేవులు మెదడులుగుప్పలు నెమ్ముల తెట్టలు
నెత్తురు వఱదలు కండలు మెండును నై సం

గరాంగణంబు గంధసింధురంబు నీరాడిన కెం
దామరకొలని చందం బందె నందుఁ జండుం
డరు దంది నిజస్యందనంబు బిఱబిఱం గుఱి
పడం బైపడం దఱిమిన కేడించి తురంగం
బెదురుకొలిపి యమ్ములొక్కుమ్మడిం గ్రుమ్మరిం
చినవిధంబున మర్మంబుల నాటి తేఁకీఁటం
గ్రుచ్చికొన నేసినవిగతాసుం డయ్యె నత్తెఱున
కత్తించినబొమ్మకై వడిం గదలక యుండె నంత
నంతకాకారుండగు ప్రచండుం డుద్దండవేదం
డంబేటవాలుగాఁ దులదులం బఱపిన నావాజి
వాగెమలఁచి వానికిం జుట్టు కేడెంబుగాఁ గొంత
వడిం ద్రిప్పుచుం గేలిసింగిణీ నతనికంధరంబు
నం దగిలించి దిగఁదీసినం దు నిసి చతికిలంబడి
వేదండ ? కడుపునం దానును బందివిధంబునం
బొరలుచుఁ బ్రాణభీతి నొక కేల గజఱిబుదిక్కు-
నకు నొకకరంబు తనదిక్కునకు నొడ్డుకొనం
బకపక నగుచుఁ గఱకునేజా గొనిమొన
చూపుచుఁ గొంతయుడు కాడించి యుం
తం మణ రాజిల నాజానేయంబు ద్రిప్పినప్ప

డిన బోసకుండు దిగులునం గడసె నది విలో
కించికొంతకొంత వగచుచు నాసత్యవంతుండు
తన తేజీ కంధరంబు కరారవిందంబున నప్పళిం
చుచు మొగంబు దుడిసి చెవి నిమిరి మెల్ల
మెల్ల నెరపఁ గాలున నెడనెడ నడిపింప నదిదూ
రంబునం గని వీరుండు భండనవీరుం డగుచుఁ
గరంబుల వాలునుం బలకయుఁ బోదల నిజ
తురంగం బారాజపుంగవుమీఁదికిం బఱపిన
దురదుర నెదురుకొని పట్టిన పట్టెంబు నటికి
నద్దంప తిరిగి మరలం బురికొలుపుకొని
యిద్దఱు సరియుద్దు లనం గొంతప్రొద్దు ముద్దు
ముద్దుగా ముద్దుగుమ్మలు కోలాట లాడు
వేడుకం గత్తిగతియుక్తి ఫెళఫెళనునాదు
నాదారకుండ నొండొరుల కుటికి నఱుకు
లాడుచుండ నవ్వీరుండు కొండొక బెండువడి
చండితనంబునం గండుమిగిలి పేరువాఁడికే
డెంబుమఱుంగునం గుంగిలి ముంగలకునొ నిగిడి
చుఱుకుచుఱుక్కనం గొనచిమ్ములు చిమ్మి
కమ్ముక రొయెక్కుమ్మడి నడిదమ్మునకు ఎసర సరకు

గొనకపలక మెలఁకువ నది నపిల యదియును
నిదె తునిమెద నని తల కుఱికి నఱక మఱుఁ
గిడినపలక తునుకతునుక లై పోవం దలపునుక
పగిలెనోయని కేలం దడవిచూడఁ గలకల
నగి తప్పెఁ దప్పె వెఱపకు మ్మని నీకు నిది
నిజంబుచేసెదనని వెనవెన వెనుక కొదుగు
కై వడి తత్తడిం దొడల మెలంకువం దెప్పునం
బైకి నూఁకి నిజమండలాగ్రంబున వానిమేను
రెండుతుండెంబులుగా నఱకినం దక్కినవా
రలు జయజయరవంబులతో శరణంబులు
వేఁడినఁ గరుణారసంబున వారి నాదరించి మో
దంబున నున్నయన్న రేంద్రునిమీఁద దేవతా
గణంబులు పుష్పవర్షంబులు గురిసిరి నార
దుండు దండె మీటుచుం గడుపు చల్లఁ జేసితి
వని దీవింపం దొడంగె నప్పు డాజయవంతుం
డగుసత్యవంతుండు తక్కినచతురంగ బలం
బులుం గొలువ వందిమాగధులు బిరుదు కై
వారంబులు చదువఁ డా నరుల నుఱుము
చేయుటల నభినయించు తెఱంగున గఱ.

కలన కళ్యంబున మెలుచు తనకీర్తి దిక్కు-
లకుం జాటు నీటున నోట నిగనిగనిచురువులు
పరికించుచుఁ జెలంగుతురంగంబు నాడ నాడ
జోడనలు త్రొక్కింపుచుఁ దెల్లజల్లులు విచ్చుక
ఱెక్కలగతి నిక్కి చూప నచ్చటచ్చట దుమి
కించుచు నిజాశ్రమంబునకు వచ్చి ముచ్చ
టతో నందజికిన్ వందనంబులు చేసి దీవనలు
గైకొని యిది యంతయు దేవరప్రభావంబు
గదా యని కడగంట సావిత్రికడం గని
నేర్పు గులుకఁ బలుకుచు నానందకందళిత
హృదయారవిందుం డై సంతతారాధితగో
విందుఁ డై సుఖం బుండునంత.

చ. హితులుఁ పురోహితుల్ సచివు
లెంతయుఁ బెద్దలుఁ బూర్వభృత్యులున్
మతి గలవారుఁ బౌరులును
మంత్రులుఁ గూడి నుతించి మే మిఁకన్
బ్రతుకుదు మీవు రాజ్యపరి
పాలన చేసిన రమ్మటంచు స

మ్మతపడి పిల్వ సాల్వపతి
మంచి దటంచుఁ బ్రమోదితాత్ముఁ డై.

గీ. అచటిమాన్యుల నందతి నభినుతించి
వాసి నిన్నాళ్ళు మీాగర్భవాసమునను
నునిచి పోషించితిరి దయ మఱవ కెప్పుడు
మముఁగటాక్షింపుఁడనిపల్కి సుముఖుఁడగుచు.

సీ. తనమేలు కెదురు చూచినబాంధవావళి
రథముల నుభయపార్శ్వముల నరుగ
నింత నంతట భద్రదంతావళం బెక్కి
చతురంగబలముతో సుతుఁడు నడవ
లలితసంగీతమేళముతోడ మద్దేళం
డును దేజి దుమికించి మునుచనంగఁ
దళుకుఁబచ్చలపల్లకుల నెక్కి వరుసగా
నమరి కాంతయుఁ గోడ లంటి రాఁగ
భేరిభాంకారరవములు బోరుకొనఁగఁ
గ్రలుకు మీాఱుకుమారునందలములోన
నలద్యుమత్సేనభూపాలుఁ డరిగె నపుడు
తనరుప్రాగ్జ్యోతిషం బనుతనదుపురికి.

చ. చని మఱునాఁడు తా సకల
సంభ్రమముల్ తనరంగ సత్యవం
తునకును గట్టెఁ బట్టము జ
నుల్ కొనియాడ నతండు తండ్రికం
టెను గుణియై భరింప ధర
ణిన్ సరి సేయఁగఁ గూడఁ దా నరేం
ద్రున కల రాజసమ్మునకు
నున్ మఱి శేషుని దిగ్గజంబులన్.

సావిత్రీచరిత్ర సమాప్తము.

క. తంజాపురిరఘునాథుని
లంజెగొయతఁడోవచోవిలాసము మెఱయన్.
రంజిల్ల బుధులు రచనా
మంజిమ సావిత్రిచరిత మహిఁ రచియించెన్.

తెలుగు విశ్వవిద్యాలయం
గ్రంథాలయం
నమోదు సంఖ్య........11664
తేది.................9.7.86

PRINTED AT
THE INDIA PRINTING WORKS
MADRAS